తీన్మార్
తెలుగు దినపత్రిక

## ప్రభుత్వప్రచార సాధనంగా యుజిసి

విద్యార్థులందరిలో ఒక విమర్శనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం యూనివర్సిటీల పని. అందుకే, యూనివర్సిటీలు ఒకే విషయం పైన భిన్నాభిప్రాయాలను, భిన్న వైఖరులను విద్యార్థులకు పరిచయం చేస్తాయి. ప్రతీ భావాన్ని, ప్రతీ ఆలోచనను పరిశీలించడానికి విద్యార్థులకు మేధో పరమైన సాధనాలను లేదా విధానాలను సమకూర్చిపెట్టడం వాటి బాధ్యత. అధ్యాపకునికి తనకంటూ ఒక స్వంత అభిప్రాయం ఉండవచ్చు, కానీ అది విద్యార్థులు అంగీకరించకుండా ఉండలేని అధికారిక అభిప్రాయం కాదు. కానీ, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వ భావజాలంపై ఏకాభిప్రాయాన్ని సృష్టించి, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని యుజిసి యూనివర్సిటీల్ని అడుగుతుండడంతో అక్కడ ఎలాంటి భిన్న స్వరానికి చోటు లేదు. ఇది యూనివర్సిటీలు చేయాల్సిన పనికి ఖచ్చితంగా వ్యతిరేకం. ఉన్నత విద్యాసంస్థలు, విద్యార్థులు, అధ్యాపకుల కోసం ధ్యాన సమావేశాలను నిర్వహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) కోరుకుంటున్నది. శ్రీ శ్రీ రవిశంకర్ ఏజెన్సీ 'ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' అభివృద్ధిపరచిన ధ్యాన విధానాన్ని అనుసరించాలని నవంబర్ 24న జారీ చేసిన సర్క్యుల ర్‌లో యుజిసి స్పష్టం చేసింది. ఆ సంస్థకు ప్రచారం కల్పించే సంస్థగా యుజిసి మారిందేమిటని ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు.ఇంతకు ముందు ఇలాంటి ఆజ్ఞలు ఆశ్చర్యాన్ని కలిగించేవి. యూనివర్శిటీలో ఎటువంటి కార్యక్రమాలను, సెమినార్లను నిర్వహించాలనే ఆదేశాలు జారీ చేయడం యుజిసి పని కాదు. ఉన్నత విద్యను ప్రోత్సహించడం, ఉన్నత విద్యారంగాన్ని సమన్వయపరచడం, ఉన్నత విద్యా శ్రేష్టతను, స్థాయిని నిలబెట్టే విధంగా యుజిసి ఆదేశాలు ఉండాలి. విద్యార్థులకు ఏం బోధించాలి? ఎలాంటి కోర్సులకు రూపకల్పన చేయాలి? విద్యార్థులనెలా చేర్చుకోవాలి? అధ్యాపకు లనెలా నియమించుకోవాలి? యూనివర్సిటీ బయట నిర్వహించాల్సిన కార్యక్రమాలు ఏమిటి? లాంటి అంశాలను యూనివర్సిటీలు వేటికవి నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి సమావేశాలను, సెమినార్లను, సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ శాఖలు నిర్వహించాలనే విషయాల్ని నిర్ణయించే స్వేచ్ఛ యూనివర్సిటీలకు ఉంటుంది. ఇలాంటి అన్ని విషయాల్లో యూనివర్సిటీలు పూర్తి స్వతంత్రంగా ఉంటాయి. ప్రతీ యూనివర్సిటీ స్వంత చట్టాల ద్వారా నిర్వహింపబడుతుంది కాబట్టి, యూనివర్సిటీ సంబంధిత విషయాల్లో యుజిసి ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోకూడదు. అంతేకాక, ఇలాంటి ఆదేశాలను జారీ చేయడం కోసం యుజిసిని ఏర్పాటు చేయలేదు. యూనివర్శిటీ చట్టాలను పరిశీలిస్తే ఆఖరికి ప్రభుత్వానిక్కూడా వాటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని మనకు స్పష్టమవుతుంది. ఈ పరిస్థితి 2014 నుండి మారుతూ వస్తున్నది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కార్యక్రమాలను యుజిసి ఎలా ప్రోత్సహిస్తుందని ఆశ్చర్యపోతున్నవారు, గడచిన 8 సంవత్సరాల్లో యుజిసి రికార్డ్‌ను చూడాలి. భారత ప్రభుత్వ కార్యక్రమాలు లేదా పాలక పార్టీ సైద్ధాంతిక కార్యక్రమాలు లేదా దాని ప్యాట్రన్ ఆరెస్సెస్ కోసం ప్రచారకర్తగా యుజిసి పని చేస్తున్నది. 2014 లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇలాం టి కార్యక్రమాలు ఒకదాని తరువాత ఒకటి వరుసగా జరుగుతూనే ఉన్నాయి. అవి అక్టోబర్ 2న నిర్వహించబడే స్వచ్ఛ భారత్ దివస్ తో ప్రారంభమై వెంటనే సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజైన అక్టోబర్ 31న నేషనల్ యూనిటీ డే ను, అటల్ బిహారీ వాజ్‌పేయి పుట్టినరోజైన డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డే ను, జూన్ 21న యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం దృష్టిలో విద్యార్థుల్లో, అధ్యాపకుల్లో జాతీయవాదం లేదా దేశభక్తి లోపించింది. దేశభక్తికి, ధైర్యసాహసాలకు మధ్య ఉండే సంబంధం అందరికీ తెలిసిందే. దేశభక్తి గురించి సైనికుని కంటే ఎవరికి ఎక్కువ తెలుసు? సైన్యం పట్ల గౌరవం పెంపొందించడానికి యూనివర్సిటీలలో ధైర్యసాహసాల కుడ్యాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కుడ్యాలపై పరమవీరచక్ర లాంటి అవార్డులు పొందిన సైనికుల చిత్రాలుండాలట. అది కూడా సరిపోక, ప్రతీ యూనివర్సిటీ క్యాంపస్‌లో జాతీయ జెండాను శాశ్వతంగా ఏర్పాటు చేయా లని ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసింది. అలాంటి కార్యక్రమాల ఫోటోలు, వీడియోల్ని తప్పకుండా యుజిసికి, మంత్రిత్వ శాఖకు విధిగా పంపాలి. ఆ ఆజ్ఞలను సూచనలుగానే పంపించారు కాబట్టి అధ్యాపకులు వాటికనుగుణంగా వ్యవహరిస్తారో లేదోనని యుజిసి సందేహిస్తున్నది. కాబట్టి ఆ ఆజ్ఞలు పాటిస్తారనే హామీ కోసం ప్రతీ కార్యక్రమాన్ని రికార్డ్ చేసి ఆయా సంస్థల వెబ్‌సైట్లో పెట్టాలి. హిందూత్వ జాతీయవాద భావజాలాన్ని ప్రచారం చేస్తూ... యూనివర్సిటీలు ఈ భావజాల ప్రచార కేంద్రాలుగా మారాలని ప్రభుత్వం కోరుకుంటున్నది. రవిశంకర్ 'ధ్యాన ప్రచారానికి' కొద్ది రోజుల ముందు, నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం నాడు "ఇండియా:మదర్ ఆఫ్ డెమోక్రసీ"పై సెమినార్లు, ఉపన్యాసాలు నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాలను యుజిసి విద్యా సంస్థలకు పంపింది.ముఖ్యమైన "జాతీయంగా ప్రత్యేకతలున్న సందర్భాల్లో" గతంలో ఎన్నడూ ఇలాంటి మార్గదర్శకాలను జారీ చేసిన సందర్భం ఎవరికీ గుర్తు లేదు. యూనివర్శిటీలను స్వతంత్ర ఆలోచనలున్న సంస్థలుగా పరిగణిం చేవారు. విద్యార్థుల్ని "జాతీయవాదులు"గా మార్చడం వాటి బాధ్యతగా ఉండేది కాదు. కానీ పరిస్థితులు మారాయి. ధ్యానానికి సంబంధించిన లేఖ లాంటిదే, ఇక్కడ కూడా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చ్ (ఐసిహెచ్‌ఆర్) తయారు చేసిన ఒక నోట్‌ను యుజిసి పంపింది. ఆ నోట్ లోని ఆదేశాలకు అనుగుణంగానే విషయంపై చర్చ నిర్వహించాల్సి వచ్చింది. భారతదేశం, ప్రపంచంలోనే అతి పురాతనమైన ప్రజాస్వామ్య దేశం, దాని ప్రజాస్వామిక సాంప్రదాయాలను కాప్ పంచాయతీల్లోనే చూడవచ్చని ఆ నోట్ చెపుతుంది. ఆ ప్రజాస్వామ్యం దాని మూలాలను వేద కాలంలోనే కలిగిఉందనీ, ఈ భూమిపై భారతదేశం మనుషుల జ్ఞప్తికి అందనంత కాలం నుండి ఉనికిలో ఉంటుంది కాబట్టి భారతదేశం చాలా గొప్పదట. ఐసిహెచ్‌ఆర్ నుండి వచ్చిన ఈ నోట్‌పై మీడియాలో విమర్శలు వచ్చాయి. ఈ అధికార ప్రకటనను విమర్శిస్తూ అభిప్రాయాలను కార్యక్ర మాల్లోనే వ్యక్తం చేయడం సాధ్యమేనా? చర్చా ప్రక్రియ, ఐసిహెచ్‌ఆర్ ప్రకటించిన అధికార వైఖరినే అనుసరించాలి కాబట్టి చర్చ, సంవాదం, వాదనల ప్రశ్నే తలెత్తదని యుజిసి స్పష్టం చేసింది.అందువల్ల దాన్ని చర్చ అనే దానికంటే ప్రచారమని అనడం సముచితంగా ఉంటుంది. ఒక తత్వవేత్తను లేదా ఒక భావజాలాన్ని విశ్వసించే విధంగా విద్యార్థులకు బోధించడం అధ్యాపకుని పని కాదు. గొప్పతనం గురించి ప్రతీ వాదన తరగతి గదుల్లో, సెమినార్లలో, పరిశోధనా పత్రాల్లో పరీక్షిస్తారు. విద్యార్థులందరిలో ఒక విమర్శనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం యూనివర్సిటీల పని. అందుకే, యూనివర్సిటీలు ఒకే విషయం పైన భిన్నాభిప్రాయాలను, భిన్న వైఖరులను విద్యార్థులకు పరిచయం చేస్తాయి. ప్రతీ భావాన్ని, ప్రతీ ఆలోచనను పరిశీలించడానికి విద్యార్థులకు మేధోపరమైన సాధనాలను లేదా విధానాలను సమకూర్చిపెట్టడం వాటి బాధ్యత.

# కన్నీళ్లు పెట్టుకున్న మాధవి రెడ్డి









**- అభిమానుల నిర్ణయమే శిరోధార్యం..**
**- మీకోసం ఎంత దూరమైనా వెళ్తాను..**
**- త్వరలోనే మళ్ళీ మీ దగ్గరకు వస్తాను..**
**- కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వాళ్లకు న్యాయం లేదు..**
**- తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు రామాసహాయం మాధవి రెడ్డి..**

పాలేరు, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేశా, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాను, కార్యకర్తలకు కష్టం వచ్చిందని తెలిస్తే రెక్కలు కట్టుకొని వాలిపోయాను, కానీ మహిళగా నాకు దక్కాల్సిన న్యాయం దక్కలేదని బోరున విలపించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు రామాసహాయం మాధవి రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండవ జాబితాలో పాలేరు టికెట్ ను ఆశిస్తున్న మాధవి రెడ్డి పేరు లేకపోవడంతో కలత చెందిన మాధవి రెడ్డి తన అభిమానులతో కూసుమంచి మండలం, పాలేరు గ్రామంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె భావోద్వేగంతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇస్తే ఇంటింటికీ తిరిగి రైతులకు వివరించాము. డిజిటల్ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోనే కూసుమంచి మండలం మొదటి స్థానంలో నిలిచింది. ఎస్సి, ఎస్టి డిక్లరేషన్ నుండి మొన్న ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వరకు ప్రజల్లోకి తీసుకెళ్లాను. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశానని వివరించారు.

**పార్టీ కోసం కష్టపడి పని చేసింది ఎవరు...?**

కరోనా సమయంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసుకుంటూ గత నాలుగేళ్లుగా పార్టీ కోసం పని చేశా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నేను, రాయల నాగేశ్వరరావు కష్టపడి పని చేశాము. పోటీ అంటూ ఉంటే నాకు, రాయలకు మధ్యే ఉండాలి. కానీ కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి టికెట్ కేటాయించడం ఎంత వరకు సబబు అని నిలతీసారు. సర్వే ప్రకారం టికెట్స్ కేటాయిస్తామని చెపితే సంతోషించాము. కానీ ఇప్పటి వరకు పార్టీలో కనపడని వాళ్లకు, పార్టీ కోసం సేవా చేయని వాళ్లకు, ఏ సర్వే ఆధారంగా సీటును కేటాయించారో తెలపాలని అన్నారు. మహిళా నాయకురాలుగా ఉన్న నాపై కొంత మంది పని గట్టుకొని పార్టీ మారుతున్న అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక మహిళా నాయకురాలుగా పార్టీలో ఎదగకూడదా, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడే అర్హత లేదా అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నించింది.

**పార్టీలోనే ఉండి పోరాటం చేస్తా...**

పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదని మాధవి రెడ్డి స్పష్టం చేశారు. పార్టీలోని ఉంటూ న్యాయ పోరాటం చేస్తానని, ఎన్నికలకు ఇంకా సమయం ఉందని అప్పటివరకు చేయగలిగినది చేస్తానని అభిమానులకు ధైర్యం చెప్పారు.

**కార్యకర్తల కోసం నిలబడతా..**

మీరు లేకుంటే మేము ఏమి కావాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని, కొత్తగా వచ్చిన వారు వారి అనుచరులకు మాత్రమే ప్రయారిటీ ఇస్తున్నారని సగటు కార్యకర్త ఆవేదన తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన అభిమానులకు మాట ఇచ్చారు. టికెట్ రాలేదని ఎక్కడికి పోను, మీరే నా బలం ఒంటరిగానైన మీకోసం నిలబడతా, ప్రమాణ పూర్వకంగా మాట ఇస్తున్న చివరి వరకు మీకోసం నిలబడతా అని మాట ఇచ్చారు. తన పైన ఇంత అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు.

**కన్నీళ్లు పెట్టుకున్న మహిళలు...**

ఎంతో కష్ట పడి పని చేసిన టికెట్ రాకపోవడంతో రామా సహాయం మాధవి రెడ్డి ఎక్కి ఎక్కి ఏడ్చారు. మాధవి రెడ్డి కన్నీళ్లు పెట్టుకోవడంతో సమావేశానికి వచ్చిన మహిళలు కూడా ఆమె కన్నీరు కొట్టుకోవడం చూసి మహిళలు కూడా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఓదార్చిన మహిళలు ఆమెకు మద్దతుగా నిలుస్తామని , ఆమె ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంట నడుస్తామని మాట ఇచ్చారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు మేఘారెడ్డి వెంటే

**- చిన్నారెడ్డికి కార్యకర్తల నుంచి సహకారం లభిస్తుందా...**
**- సర్వే ప్రకారం టికెట్ ఇవ్వాలన్న నాయకులు**
**-మేఘారెడ్డిని గెలిపియ్యడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

పెబ్బేరు, అక్టోబరు 28(తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికలకు కేవలం నెల రోజుల సమయం మాత్రమే ఉన్న సమయంలో ఆకస్మికంగా కాంగ్రెస్ లో మాజీ మంత్రి చిన్నారెడ్డికి గ్రౌండ్ లెవల్ నుంచి పార్టీ కార్యకర్తలు, లీడర్ల నుంచి సహకారం లభిస్తుందా? లేదా? అనేది సందిగ్ధంలో ఉన్నది. అయితే గత ఆరు నెలల నుంచి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం మేఘారెడ్డి పోటీ పడ్డారు. ప్రతి కార్యకర్తను ఉత్సాహపరుస్తూ ప్రతి పల్లెల్లో ఎవరికి ఆపద వచ్చిన వారికి, చనిపోయిన కుటుంబాలకు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి, ఉన్నత చదువుల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోనే వారికి ఆర్థిక సాయం అందజేశారు. ముఖ్యంగా చెప్పాలంటే వనపర్తి నియోజక వర్గంలో మేఘారెడ్డి పార్టీలోకి వచ్చినాక కార్యకర్తలో జోష్ పెరిగింది. క్యాడర్ పెరిగింది, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేలో కూడ మేఘారెడ్డి పేరే గట్టిగా వినబడింది. కానీ మేఘారెడ్డిని కాదని ఇప్పుడు చిన్నారెడ్డికి టికెట్ కేటాయించడం వలన పార్టీ పరిస్థితులు ఎలా? ఉంటాయనేది? కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. వనపర్తి నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్యమైన నాయకులు మేఘారెడ్డి వెంట నడుస్తామని ఖరాఖండిగా చెపు కుంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థికి గట్టి పోటీ ఇవ్వాలంటే మేఘారెడ్డి మాత్రమే సరి అయిన అభ్యర్థి అని చర్చించుకుంటున్నారు. చిన్నారెడ్డికి టికెట్ కేటాహించడం వలన బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారని చెపుతున్నారు. హైకమాండ్ సీరియస్ గా చొరవ తీసుకుంటే తప్ప పార్టీలో సమిష్టి,సమన్వయం జరగవని పొలిటికల్ విశ్లేషకులు చెబుతున్నారు.

**తొందర పడ్డారా..?**

కాంగ్రెస్‌లో టిక్కెట్ పంపిణీ పూర్తిగా సర్వే నివేదికల ఆధారంగానే ఉంటుందని, ఇది తనకు కూడా వర్తిస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారికే మంచి అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు.

వనపర్తి నియోజకవర్గ అభ్యర్థి విషయంలో మాత్రం సర్వే ఆధారంగా టికెట్ కెటాఇంచలేదని స్పష్టం అవుతోంది. వనపర్తి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా, ఎవరి నోటా విన్న మేఘారెడ్డి పేరే గట్టిగా వినబడింది. చిన్నారెడ్డి పేరు ప్రతిపాదించడంతో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మేఘారెడ్డి తీసుకునే నిర్ణయంపై అడుగులు వేస్తామని చెపుతున్నారు. ప్రజలు మేఘారెడ్డిని గెలిపియ్యడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులే అంటున్నారు. స్వలాభం కోసం పార్టీని నాశనం చేయొద్దన్నారు.

**వనపర్తి ప్రజలు తెలివైన వారు**

వనపర్తి నియోజకవర్గ ప్రజలు ప్రతి ఎన్నికల్లో అభ్యర్థులను మారుస్తూ ఉంటారు. ఈ సారి ఎవరికి అవకాశం ఇస్తారో చూడాలి. ఓవైపు అభివృద్ధి నేనే చేశానని సింగిరెడ్డి వైపు కాంగ్రెస్ చెప్పుకుంటున్నారు. మరో హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తానికి గెలుస్తా అనే ధీమాలో సింగిరెడ్డి ఉన్నారు. మరోవైపు రాష్ట్రంలో అరా చకా పాలన, నిరుద్యోగులను కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందనే ఆరోపణలు రావడంపై ఆయన గెలుపు ప్రశ్నార్థకం మారింది. ఉ



మ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలను ప్రజలు ఎక్కడిక్కడ అడ్డుకుంటున్నారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యలో రావుల చంద్రేఖర్ రెడ్డి అధికార పార్టీలోకి వెళ్ళారు. అయితే ఆయన స్వలాభాల కోసమే పార్టీ మారిందని తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. ఎప్పటికీ తెలుగుదేశం పార్టీలోనే కొన సాగుతామని నాయకులు అంటున్నారు. ఈ సమయంలో మెగారెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించి ఉంటే గెలిచే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావించారు. కాంగ్రెస్ గెలుపుకు ఆరు గ్యారెంటీలు కారణమవుతాయాని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# ఆడపిల్లల ఆత్మ రక్షణకు కరాటే

**- బాలికలకు ఆత్మరక్షణ కరాటే**
**- ప్రమాదాల నుంచి ఎలా బయటపడాలో మేలుకువలు నేర్పించిన మాస్టర్ రమేష్**
**- బాలికల్లో పెరగనున్న ఆత్మవిశ్వాసం**

జవహర్ నగర్, అక్టోబర్ 28(తీన్మార్ ప్రతినిధి): నేటి సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆకతాయిల వేధింపులు ఎక్కువయ్యాయని పోకిరిల ఆగడాల నుండి తమను తాము రక్షించుకునేందుకు బాలికలకు ఆత్మ రక్షణ కరాటే ఎంతో ఉపయోగకరమని మాస్టర్ రమేష్ అన్నారు. అలాగే కరాటే శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడుతుందని మాస్టర్ రమేష్ చెప్పారు.



రన్బీర్ తైక్వాండో శనివారం జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కరాటే శిక్షణ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను కలిసిన నేరేడుచర్ల మండల అధ్యక్షులు

**- పార్తనబోయిన విజయ్ కుమార్**

నేరేడుచర్ల, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): సూర్యాపేట లో జనగర్జన పేరుతో జరిగిన బారీ బహిరంగ సభలో పాల్గొన్న అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేంద్ర హోమ్ శాఖ మంత్రివర్యులు అమిత్ షా హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన నేరేడుచర్ల మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్ ఈ సందర్భాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్న కార్యకర్తలకు సైతం ఇలాంటి అద్భుత అవకాశాలు రావడం ఒక్క భారతీయ జనతా పార్టీ లోనే సాధ్యమవుతుందని వారియొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ కి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి మరియు నా మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.



# మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధి పనులకు ఆకర్షితులై





**- బీఆర్ఎస్ పార్టీలో యువత చేరిక**

వనపర్తి టౌన్, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): వనపర్తి కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పెద్దమందడి ముందరి తండాకు చెందిన 30 మంది యువకులు ఎస్టి సెల్ నాయకులు గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, చిన్యా నాయక్, యువత అధ్యక్షులు మహేష్ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ఛైర్మెన్ బి.లక్ష్మయ్య, నందిమల్ల అశోక్, బీచుపల్లీ యాదవ్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# హుజుర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి

**- ఎమ్మెల్యే సైదిరెడ్డి తోనే సాధ్యం**
**- యువత బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు**
**- గరిడేపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి**



గరిడేపల్లి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, పొనుగోడు, కీతవారిగూడెం మరియు గ్రామాలకు చెందిన 50 మంది యువత వివిధ రాజకీయ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హుజుర్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హుజుర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ, ఎమ్మెల్యే సైదిరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం, హుజుర్ నగర్ మరింత అభివృద్ధి చెందాలి అని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలని, అలాగే నియోజకవర్గ పరిధిలోని అన్ని పట్టణాలు, గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలి అంటే బిఆర్ఎస్ పార్టీ తోనే, సైదిరెడ్డి తోనే సాధ్యం అని వారి పూర్తి మద్దతు తెలుపుతూ శనివారం నాడు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు గరిడేపల్లి మండలం పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాలకు సంబంధించిన 25 మంది యువకులు, మేళ్లచెరువు తులసీరామ్, మా శెట్టి సాయి చరణ్, మీసాల నితిన్, రెడపంగు అచ్యుత్, నందిపాటి లోహిత్,గట్టు యశ్వంత్, కుక్కడపు వినయ్, చెనగాని సాయికుమార్, జుట్టుకొండ నవీన్, కుమ్మరి శ్రీను, దొంగరి రవి, పండు, మాశెట్టి అరుణ్, కీత అజయ్, తదితరులు ఈ కార్యక్రమంలో మండల పట్టణ, గ్రామ స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వారి అనుచరులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభ కోసం చురుకుగా ఏర్పాట్లు



ఆలేరు, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణంలో నేడు నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. విశాలమైన సభను నాయకులు జెసిబి లు, ట్రాక్టర్లతో పనులు కొనసాగాయి. స్థానిక బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు నియోజకవర్గంలో నుంచి సుమారు లక్ష మంది హాజరవుతున్నందున అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. సీఎం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వారి వెంట మునిసిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడిమాధవి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, జల్లి నరసింహులు, బీజని మధు, కోటగిరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కనీసం స్పందించరా?

**- ఒకరు చనిపోయి, పదుల సంఖ్యలో గాయపడినా ఆయనకు పట్టదా?**
**- సీఎం సభకు వెళుతుంటేనే కదా ప్రమాదం జరిగింది**
**- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం**
**- కిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ**







పాలేరు, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, నాన్ తండా వద్ద శుక్రవారం ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు చనిపోయి, అనేక మంది గాయపడిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం స్పందించలేదని, ఆయనకు మానవత్వమే లేదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. జీళ్లచెరువులో సీఎం సభకు వెళుతుండగానే ఈ ప్రమాదం జరిగినప్పటికీ సానుభూతి కూడా వ్యక్తం చేయని కఠినాత్ముడుగా మిగిలిన ఆయన తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు పొంగులేటితో మాట్లాడుతూ తామంతా ఇంత దుఃఖంలో ఉన్నా సీఎం కనీసం ఎలాంటి ప్రకటన కూడా చేయలేదని రోదించారు. అందరినీ కలిసి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, పూర్తిగా కోలుకునేవరకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన అనసూర్య కుటుంబానికి రూ.50లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే క్షతగాత్రులకు రూ.10లక్షల చొప్పున చెల్లించి ఆదుకోవాల్సిన కనీస బాధ్యత ఉందని గుర్తు చేశారు.

# బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇంజాపూర్ లోని బిజెపి పార్టీ అభ్యర్థి నోముల దయానంద గౌడ్ కార్యాలయంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసారు. ఈ యొక్క కార్యక్రమానికి నియోజకవర్గంలోని భాజాపా నేతలంతా హాజరయ్యారు. ప్రతి ఓటరును ఏ విధంగా చేరుకోవాలో, కేంద్ర రాష్ట్ర పథకాల్ని ఏ విధంగా వారికి వివరించాలో, ప్రత్యర్థి పార్టీల నాయకుల అబద్దాలను ఏ విధానంగా తిప్పి కొట్టాలో నాయకులు దిశా నిర్దేశం చేశారు. ఆదివారం రోజు వైష్ణవి గార్డెన్స్ లో నిర్వహించనున్న బూత్ కమిటీ సభ్యుల సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా నాయకులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో టికెట్ అందించిన అధిష్టానానికి, తనకు అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చేశారు.తాను కలుపుగోలు మనిషినని, తనకు తన పర భేదం లేదని,భాజాపా నా కుటుంబమని ఉద్వేగంగా మాట్లాడారు.ప్రతి కార్యకర్తకు శిరసువంచి ప్రణమిల్లుతూ ఈ రోజు మనం భారతీయ జనతా పార్టీ పక్షాన నిలబడకపోతే తెలంగాణ మరో వందేళ్లు వెనక్కి వెళ్తుందని, నియోజకవర్గం అభివృద్ధి శూన్యంగా మారిపోతుందని తెలియజేసారు. రేపటి సమావేశానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి బూత్ సభ్యుడు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశంలో భాజాపా జిల్లా ఇంచార్జ్ అరుణ్ కుమార్, జిలా మాజీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, వనపర్తి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లచ్చిరెడ్డి, అశోక్ గౌడ్, జిలా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దన్నే బాషయ్య, పాపయ్య గౌడ్, పార్లమెంటరీ జాయింట్ కన్వీనర్ నారాయణ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఎన్.యాదగిరి రెడ్డి, మంచాల మండల ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బి.రమేష్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్,మండల అధ్యక్షులు తూళ్ల నర్సింహ్మా గౌడ్, బండారు విష్ణు గౌడ్, శిగ వీరస్వామి గౌడ్, దండే శ్రీశైలం యాదవ్, బూడిద నర్సింహ రెడ్డి, తాండ్ర రవీందర్, గోవర్ధన్ చారి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ సాయి, పగడాల శ్రీశైలం, బాల వర్ధన్ రెడ్డి, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న వంగూరు ప్రమోద్ రెడ్డి





పెబ్బేరు, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): వాల్మీకి మహర్షి జయంతి పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, పూజ కార్యక్రమం నిర్వాహించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త వంగూరు ప్రమోదార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వాల్మీకి మహర్షి అన్ని విదేశాలలో కూడా రామాయణం చూస్తారని శ్రీ వాల్మీకి మహర్షి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ భక్తి అభ్యుదయ భావాలతో జీవిస్తూ కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని గ్రామ ప్రజలకు వాల్మీకి బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండ రామిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆవుల కురుమూర్తి, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, మాజీ ఎంపీపీ రాజశేఖర్ వైస్ యంపిపి, కోట్ల బాల్ చంద్రారెడ్డి, గ్రామ ప్రజలు, వాల్మీకి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనపై ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించాలి




ఆలేరు, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): పాలస్తీనా పై అమెరికా దురాహంకారంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పాలసీన- ఇజ్రాయిల్ పరిణామాలపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గాజా బాంబుల మోతతోల తో అక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు అమెరికా గుత్తాధిపత్యం కోసం పాలసీనపై ఇజ్రాయిల్ ను ఉసిగొల్పడం దుర్మార్గ చర్యని ఖండించారు. ఐక్యరాజ్య సమితిలో అమెరికా ఇజ్రాయిల్ కూటమి ఓడిపోవడం దీనికి నిదర్శన మని అన్నారు. కావున వెంటనే పాలసీనపై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని అన్నారు. కావున పాలసీమ ప్రజలకు సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కార్యదర్శి కళ్ళెపు అడవయ్య, నాయకులు ఇక్కిరిసహదేవ్, మామిడాల బాల మల్లేశం గడ్డం నాగరాజ్, మారుజోడు సిద్దేశ్వర్, టంగుటూరు గ్రామ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, పంజాల మురళి, ఎలగందుల సిద్ధులు, మారుజోడు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున యువత తరలి రావాలి

**- పల్లె సంతోష్ గౌడ్**



రాజాపేట, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆలేరు లో జరగబోయే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని రాజాపేట మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలం నుండి యువత దాదాపుగా 1000 బైకులతో ర్యాలీగా రావాలని కోరారు. శనివారం రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు ఆశజ్యోతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు కటకం స్వామి, రెడ్డబోయిన రాజు, ఎర్ర గోకుల రాజు, మన్నే ప్రభాకర్, భీమగాని మధు గౌడ్, మండల యువజన నాయకులు మంత్రాల సుమన్, కర్ల భానుచందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, తుంగ అక్షయ్, ఇటకాల క్రాంతి, తమ్మలి కపిల్, తండ వెంకటేష్ గౌడ్ కలకుంట్ల భాను, మోతుపల్లి బాలకృష్ణ, చాడ స్వామి, అజయ్ ఉచ్చేంతలా కవీందర్, శ్రీకాంత్ నాయక్, హాయ్ మధు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలు,అభిమానులతో దండెం రాంరెడ్డి అత్యవసర సమావేశం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రోజు ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్ లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు దండెం రాంరెడ్డి పేరు లేనందున కార్యకర్తలు,అభిమానులు అంతా అధైర్య పడుతుండడంతో అందరినీ పిలిచి శనివారం రోజు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. ఎవరు అధైర్య పడవద్దు అని అదేవిధంగా కార్యకర్తలు, అభిమానుల అభిప్రాయాలు తెలుసుకొని భవిష్యత్ కార్యాచరణను 2, 3 రోజుల్లో ప్రకటిస్తానని దండెం రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం గత 20 ఏళ్లుగా కష్టపడ్డాను అని, ఎక్కడ ఏ మీటింగులు జరిగిన భారీ ఎత్తున జనాలను తరలించడం జరిగింది, ఎలక్షన్ వచ్చిన బై ఎలక్షన్స్ వచ్చిన పార్టీ ఆదేశాల మేరకు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని ప్రచారం చేశానని అన్నారు. నియోజకవర్గంలో ఎవరు ఎన్ని అడ్డంకులు శృష్టించిన, ఎన్ని అవమానాలు చేసిన, పార్టీ కోసం కృషి చేశాను అన్నారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్ళాను కాబట్టి దండెం రాంరెడ్డి అనే పేరు ఢిల్లీ వరకు వెళ్లింది అన్నారు. ఆఖరి నిమిషం వరకు నా పేరు సెంట్రల్ ఎలక్షన్ కమిటీ లో ఉంది కానీ కొందరు జిమ్మిక్కులు చేసి నా పేరు రాకుండా అడ్డుకున్నారు అన్నారు. అన్ని సర్వేలు నాకే అనుకూలంగా ఉన్నాయి, సర్వేల ఆధారంగా చూసుకున్న టికెట్ నాకే ఇవ్వాలని అన్నారు. ఇంకా నామినేషన్ కు సమయం ఉంది కాబట్టి పార్టీ పెద్దలు టిక్కెట్ విషయంలో మరొకసారి పునరాలోచన చేయాలని కోరారు. లేనిపక్షంలో కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటాము అన్నారు. గత 20 సంవత్సరాల నుండి నాతో ఉండి పార్టీని భుజస్కందాలపై వేసుకొని, పార్టీ పటిష్టం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, అభిమానులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను గురించి వివిధ గ్రామాలకు చెందిన మిగతా కార్యకర్తలు, అభిమానులతో కూడా సమావేశం అయ్యి 2,3 రోజుల్లో ప్రకటిస్తానని అన్నారు. కార్యకర్తలు, అభిమానులు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన దండెం రామన్న ను కాదు అని పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం సమంజసం కాదు అన్నారు. మళ్ళీ అధిష్టానం పునరాలోచన చేసి దండెం రాంరెడ్డి కి టిక్కెట్ ఇవ్వాలి అని లేని పక్షంలో దండెం రాంరెడ్డి కచ్చితంగా ఇండిపెండెంట్ గా రావాలని కోరారు.

# మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం

**- వాల్మీకి మహర్షి జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలి**
**- మనిషిలో మార్పు వస్తే మహర్షిలు అవుతారు**
**- వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి టౌన్, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో ని నాగవరం వద్ద వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వాల్మీకి సంఘం నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం వేటగాడుగా ఉన్న వాల్మీకి, దొంగగా మారి దారి దోపిడీలు చేశారని, ఆ తర్వాత నారద మహాముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారన్నారు. ఆ తర్వాత రామాయణ కావ్యాన్ని రచించారని చెప్పారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది వాల్మీకి మహర్షి అని మంత్రి నిరంజన్ రెడ్డిగుర్తు చేశారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. కృషి ఉంటే మనుషులు మహాఋషులు అవుతారని, వాల్మీకి మహర్షి చరిత్ర ఇందుకు నిలువెత్తు నిదర్శనమని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ జిల్లా సభ్యులు ఆవుల రమేష్, పరంజ్యోతి, శివ, వాల్మీకి సంఘం నాయకులు రవి కుమార్ నాయుడు, సునీల్ వాల్మీకి, మధులత, తదితరులు పాల్గొన్నారు.

# రామాయణ గ్రంథాన్ని సమాజానికి అందించిన మహర్షి వాల్మీకి

**- భారతీయ చరిత్రలో సంస్కృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయ్యింది**
**- పలు గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**
**- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**

వనపర్తి టౌన్, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): భారతీయ సంస్కృతి, ఇతిహాసాన్ని, మానవ సంబంధాలు, కుటుంబ విలువల సారాంశాన్ని అపురూపమైన రామాయణ గ్రంథంగా సమాజానికి అందించిన 'వాల్మీకి మహర్షి' భావితరాలకు ఆదర్శనీయం అని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి తెలిపారు. శనివారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ముందుగా పెబ్బేరు మండలంలోని శాకపూర్ గ్రామంలో వాల్మీకి విగ్రహానికి స్థానిక వాల్మీకి సంఘం సభ్యులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ చరిత్రలో సంస్కృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయ్యిందని ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు. సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవి కూడా, ఆ మహానేయులేనని ఆయన గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి బ్రహ్మ దయతో రామాయణాన్ని సృష్టించాడని భారతీయ విశ్వాసం. ఇది భారతదేశపు మొదటి గొప్ప ఇతిహాసమని ఆయన కొనియాడారు. వాల్మీకిగా మారిన తర్వాత రామాయణ మహా గ్రంథాన్ని రచించి సీతారాముల జీవిత చరిత్ర తెలియజేయడంతో పాటు మనిషి జీవన విధానాన్ని మనుషుల మధ్య అనుబంధాలను ఆ గ్రంథం ద్వారా అందరికీ తెలియజేశారని ఆయన తెలిపారు. అలాంటి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని తమ జీవితంలో చెడు అలవాట్లను వదిలిపెట్టి మంచి పనులు చేస్తూ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల గ్రామాల వాల్మీకి సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.





# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మంత్రి పీఆర్వోపై కేసు నమోదు

**- జిల్లా ఎస్పీ కె రక్షిత మూర్తి**




వనపర్తి టౌన్, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): వనపర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వనపర్తి (తహసిల్దార్) యాదగిరి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషనుకు వచ్చి ఒక దరఖాస్తు ఇచ్చినారు. ఇట్టి దరఖాస్తు ఏమనగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దగ్గర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా సందీప్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రఘుపతిపేట్, కల్వకుర్తి నియోజకవర్గం, నాగర్ కర్నూల్ జిల్లా, ఇతను డిప్యూటేషన్ పై వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దగ్గర ఎన్నికల కోడ్ తేదీ 9. 10. 2023 వచ్చిన తరువాత కూడా పిఆర్వోగా 18.10.2023 వరకు పనిచేస్తున్నాడు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత కూడా యధావిధిగా పనిచేస్తూ ఉన్నారు. ఎన్నికల నియమావళి అతిక్రమించి వాట్సాప్ గ్రూపుల్లో ప్రకటనలను పోస్ట్ చేశారు. సందీప్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని వనపర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆదేశాల మేరకు కేసు నమోదు చేశారు. మంత్రి పీఆర్వోపై సెక్షన్ 129 అండ్ 134 ఆఫ్ ఆర్పీ యాక్ట్ 1951 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. అదేవిధంగా వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వెంకటేష్, ఏపిఎం, సువర్ణ, సిసి, రహీం, సిసి, ఐకెపివి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో ఉద్యోగులుగా ఉండి ఈ నెల 26న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు శ్రీరంగాపురం మండలం నుండి మహిళలను స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి బస్సుల ద్వారా తరలించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసిన ఉద్యోగులపై శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని సహాయ ఎన్నికల అధికారి ఎస్. మురళి ఫిర్యాదు చేశారు.

# మేర మట్టి మేర దేశ్ అనే ప్రోగ్రామ్

**- హాజరు కానున్న ఖమ్మం జిల్లా వాసులు**











ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ముదిగొండ మండలం, వల్లభి గ్రామం నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు మండలంలో మేర మట్టి మేర దేశ్ అనే ప్రోగ్రామ్ తో ప్రారంభించి అక్కడ మట్టి కళాశాలను తీసుకొని రాజభవన్ లో గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ తో ప్రోగ్రామ్ లో పాల్గొని మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఢిల్లీలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 15మంది బయలుదేరారు. అందులో మన గ్రామంనికి చెందిన ప్రజ్వల యువజన సంఘం నుండి ముగ్గురు పాల్గొన్నారు. చింతమాల పాపయ్య జెట్టి లోకేష్ అబ్బురి హరీష్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా యూత్ ఆఫీసర్ అన్వేష్, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ విజయ, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, గుడిమల్ల మధు, లోకేష్, హరీష్, సాయి కృష్ణ, బాబు, చరణ్, గణేష్, గాంధీ, ఉదయకిరణ్, శ్రీకాంత్, లావణ్య, అశోక్, శ్రీనిక, సూర్యనారాయణ, యువతి యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**- నాగిర్తి రాజిరెడ్డి**

రాజాపేట, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): నేడు ఆలేరులో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులు ఆలేరులో జరగబోయే సీఎం ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుండి ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలను, యువతను, రైతులను తరలించాలని మండల ముఖ్య నాయకులకు తగు సూచనలు ఇచ్చారు. మండల ప్రజలు సీఎం సభలో అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల లక్ష్మి,మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి,గాల్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రైతు బంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతిగౌడ్, ఆడెపు శ్రీశైలం, జాల సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి,ఎడ్ల రామచంద్రారెడ్డి, బెడిద వీరేశం, కుర్రారం ఉపసర్పంచ్ బూత్కూరి నరసింహారెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం నరసింహులు, వెంకటేష్, మైనార్టీ నాయకులు ఎస్.కె. కరీం, బొంగోని ఉప్పలయ్యఎర్ర గోకులరాజు, గజ్జల రాజు,గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ విధానంపై శిక్షణా, అవగాహన కల్పించాలి

**- పివో, ఏపివో లకి ఈవీఎం యంత్రాలపై శిక్షణా**
**- అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచన**
**- జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెడెంగే**







భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): పోలింగ్ విధానంపై, ఈవీఎం యంత్రాలపై పిఓ, ఎపిఓ లకు సరైన శిక్షణ, అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. శనివారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 8 మంది, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 10 మంది అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లతో ఆయన సమావేశమై మాట్లాడుతూ ఈ నెల 31, నవంబర్ 1వ తేదీన రెండు రోజుల పాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 1- 30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నాలుగు బ్యాచులతో బ్యాచుకు 500 మంది చొప్పున మొత్తం 2 వేల మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, వారు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలు, రిపోర్టులు, స్టాట్యుటరీ కవర్స్, నాన్ స్టాట్యుటరీ కవర్స్ వినియోగం, ఈవిఎం. యంత్రాలపై అవగాహన, వారి సందేహాలను నివృత్తి చేయడం వంటి కార్యక్రమాలపై సరైన అవగాహన కల్పించాలని తెలిపారు. నవంబర్ 30 వ తేదీ పోలింగ్ రోజున పోలింగ్ కు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేపట్టడంపై సరైన శిక్షణ అందించాలని, అందుకోసం కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్లపై అవగాహన కలిగించాలని, అలాగే ముఖ్యమైన అంశాలపై వివరించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, కవర్స్, ఫార్మాట్స్ సరైన విధంగా నింపేలా చెప్పాలని, చెక్ లిస్టు ప్రకారం పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం, మార్క్ కాపీలు చెక్ చేసుకోవడం. పోలింగ్ కేంద్రాలలో సెటప్ చేసుకోవడం, పోలింగ్ ఏజెంట్ల నియమాకం, ఓటరు స్లిప్ కాకుండా ఓటు వేయడానికి వెంట తీసుకువచ్చే 12 రకాల గుర్తింపు కార్డుల పట్ల అవగాహన కలిగించాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు సరైన సమయానికి హాజరు కావాలని జిల్లా కలెక్టరు ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు పిఓ, ఎపిఓ. లకు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యకమాలలో చెప్పవలసిన అంశాలు, విధులు, బాధ్యతలను అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరనాథ్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఈసారి కూడా పెద్దాయనే ఎమ్మెల్యే

**- నాడు వనపర్తి, నేడు విద్యపర్తి**
**- వనపర్తి అభివృద్ధిలో చరిత్ర సృష్టించిన నాయకుడు**
**- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**
**- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గౌని బుచ్చారెడ్డి**



వనపర్తి టౌన్, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో వంద సంవత్సరాల అభివృద్ధి కేవలం నాలుగు సంవత్సరాల లోపు పూర్తిచేసిన నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా మంత్రి పదవి చేపట్టి కేవలం నాలుగు సంవత్సరాల లోపే రైతుల కష్టాలు తీరుస్తున్న నాయకుడు, మరియు ఒక రైతు కుటుంబం నుంచి వచ్చి రైతుల కష్టాల గురించి కెసిఆర్ దగ్గర చర్చించి, రైతులకు ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకుడు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని అన్నారు. గత పాలనలో సాగునీటికి నీరు అందక రైతులు పొలాల దగ్గర పడుకునే పరిస్థితి వచ్చింది, నేడు కేసీఆర్ ప్రభుత్వంలో రైతుల కోసం 24 గంటలు విద్యుత్ ప్రవేశపెట్టిన తర్వాత నేడు రైతులు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఇంటి దగ్గరే పడుకుంటున్నారు. రైతుల కోసం 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత ఒక కేసీఆర్ ప్రభుత్వానికి మాత్రమే దక్కింది, మరియు నాడు వనపర్తి పట్టణాన్ని నేడు విద్యాపర్తి గా పేరు మార్చిన ఘనత ఒక నీళ్ల నిరంజన్ రెడ్డికి దక్కింది, గతంలో ఎవరైనా వనపర్తి పట్టణం నుంచి ఉన్నత విద్య అభ్యసించడానికి ఇతర దేశాలకు గాని, ఇతర రాష్ట్రాలకు గాని వెళ్ళవలసి వచ్చేది, ఇప్పుడు నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాలుగు సంవత్సరాల లోపే వనపర్తి పట్టణానికి మెడికల్ కాలేజీ తో పాటు అనేక కళాశాలలు ఏర్పాటు చేశాడు. మన భావితరాల పిల్లల భవిష్యత్ అభివృద్ధి చెందాలంటే అది ఒక బీఆర్ఎస్ తో మరియు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితోనే సాధ్యమని గౌని బుచ్చా రెడ్డి పేర్కొన్నారు.

# భువనగిరిలోని పలు హెూటల్ లలో ఫుడ్

## సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు








భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): పట్టణంలోని పలు హెూటల్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి కలసి ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. హెూటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి



**- మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవి వెంకటేష్ గౌడ్**


ఆలేరు, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆలేరులో మూడోసారి ముచ్చటగా గులాబీ జెండా ఎగరడం ఖాయమని దిమా వ్యక్తం చేశారు. అలాగే నేడు జరిగే సీఎం ఆశీర్వాద సభకు రావాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా

- నిర్వహించిన కేంద్ర ఎన్నికల సంఘం
- హాజరైన జిల్లా స్థాయి అధికారులు







భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐటి అప్లికేషన్స్, ఎన్ కోర్ యాప్ ద్వారా నామినేషన్స్, స్కూటీని, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ తదితర సాఫ్ట్ వేర్ అప్లికేషన్స్, యాప్ లపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి మాస్టర్ శిక్షకులు సయ్యద్ నసీర్ జమీల్, తదితరులు నామినేషన్లు, నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు, వివిధ అనుమతుల మంజూరు, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, సువిధ, ఎన్ కోర్ యాప్, ఓట్ల లెక్కింపు విధానంపై వివరిస్తూ, సందేహాలను నివృత్తి చేస్తూ, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, 97- ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, 94- భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో బిఆర్ఎస్ మహిళా నాయకుల గడపగడపకు ప్రచారం





రాజాపేట, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం శనివారం బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రం లోని మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ఆలేరు లోజరగబోయే సీఎం సభకు మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. అభివృద్ధికే మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి, సర్పంచులు బూరుగు భాగ్యమ్మ,చెరుకు విజయ, ఎంపీటీసీ లేగల శ్రీలత, మాజీ సర్పంచ్ మాడోత్తు రాణి, మండల మహిళా నాయకురాలు సందిల వాణిభాస్కర్ గౌడ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు అవగాహనపై రాయిగిరి లో పోలీస్ కవాతు







భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్):మండలంలోని రాయగిరి గ్రామంలో శనివారం సాయంత్రం భువనగిరి మండలం, రాయిగిరి గ్రామంలో రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్క పౌరుడు నిర్భయంగా ఓటు వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం పోలీస్ కవాతు కార్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెడెంగే, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, అడిషనల్ డిసిపి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఏసిపి ఎస్.వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, రూరల్ సీఐ సత్యనారాయణ యాదవ్, ఎస్సై వి.సంతోష్ కుమార్, తహశీల్దార్లు ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు, కేంద్ర బలగ పోలీసులు, జిల్లా సివిల్, ఏఆర్ పోలీసులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో మెరుగైన వైద్యం



ఆదిలాబాద్, : రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నది. నిరుపేదలకు మెరుగైన వైద్యమందించి భరోసానిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో సర్కారు వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగానే ఉండేది. అప్పటి ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లాలో వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉండేది. సీజనల్ వ్యాధులు విజృంభించి పల్లె ప్రజలు మంచాన పడాల్సి వచ్చేది. ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే వైద్యసేవలు అందక అనేక మరణాలు సంభవించేవి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ సర్కారు మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యమందిస్తున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 3.4 ఎకరాల విస్తీర్ణంలో రూ. 150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించింది. ఇందులో రూ.80 కోట్లు భవనాలకు, రూ. 70 కోట్లు వైద్య పరికరాలు, ఇతర అవసరాల కోసం వెచ్చించింది. ఈ స్పెషాలిటీలో వివిధ వ్యాధులకు సంబంధించి 250 పడకలు అందుబా టులో ఉంటాయి. ఈ దవాఖానను మార్చి 3న రాష్ట్ర, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీలో వివిధ విభాగాల్లో వైద్య నిపుణులు సేవలు అందిస్తున్నారు. కార్డియాలజీ, న్యూరోలాజీ, యూరాలోజీ, అంకాలజీ, పీడియాట్రిక్ సర్జరీ ఓపీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. వివిధ వ్యాధులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఆధునిక యంత్రాల ద్వారా పేదలకు ఉచితంగా చేస్తున్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి దవాఖానలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు రేడియాలజీ విభాగంలో సిటీస్కాన్, ఎక్స్‌రే, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ. టూడీఈకో, అల్ట్రాసౌండ్‌లాంటి సౌకర్యాలు వస్తాయి. ప్రభుత్వం ఇటీవల ఈ దవాఖానకు రూ.11.65 కోట్లు విలువ చేసే ఎంఆర్‌ఐ మిషన్‌ను సైతం మంజూరు చేసింది. గతంలో జిల్లావాసులకు చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, మహారాష్ట్ర లోని నాగ్‌పూర్, యావత్‌మల్, వరదాలాంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందేవారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ప్రతి నె లా పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వ స్తుండేది. వైద్యం, ప్రయాణం కోసం వే లాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది.

రిమ్స్ సూ పర్ స్పెషాలిటీలో వివిధ రకాల వైద్యసేవలు అందుబా టులోకి రావడంతో రోగులకు ఇబ్బందులు త ప్పాయి. వివిధ వ్యాధులకు వైద్య నిపుణుల పర్యవేక్షణలో వేలాది రూపాయాలు విలువ చేసే చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఆధునిక యంత్రాల ద్వారా వ్యాధినిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. రిమ్స్‌లో ఆర్థోపెడిక్ విభాగం ఆ ధ్వర్యంలో మోకాలి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. బ్లడ్‌బ్యాంక్ రక్తదాన శిబిరాలు నిర్వహించి రాష్ట్రంలో ఎక్కువ యూనిట్లను సేకరించి ప్రభుత్వ అవార్డును కూడా సాధించింది. ఈ దవాఖానలో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

# నా దేశం...నా మట్టి

- గ్రామాల మట్టితో ఢిల్లీకి పయనం
- చింతమల్ల పాపయ్య అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ







ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): జాతీయ స్థాయి అమృత్ కలశ యాత్రపాల్గొనున్న ముదిగొండ ప్రజ్వ ల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య ఆధ్వర్యంలో స్థానిక నేలకొండపల్లి లో "నా దేశం నా మట్టి" కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో నెహ్రూ యువ వాలంటీర్ సంద సుధీర్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నెహ్రూ యువ కేంద్ర సంఘటన ద్వారా దేశం లోని ప్రతి గ్రామం నుండి కొంత మట్టిని సేకరించి మండలం నుండి ఒకే కలశం లో కలపి అనంతరం జాతీయ జెండాలను చేత బూని ర్యాలీ నిర్వహించారు. ఈ తెలంగాణ లోని ప్రతి గ్రామం నుండి సేకరించిన మట్టిని ఢిల్లీ తీసుకెళ్లే నెహ్రూ యువ వాలంటీర్లతో గౌరవ గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ సమావేశం అవుతారు. దేశ రాజధాని ఢిల్లీలో స్తూపం ఏర్పాటు లో ఆ మట్టిని వినియోగిస్తారు. దేశం లోని ప్రతి వ్యక్తికి దేశం పట్ల భక్తి గౌరవం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ ఆనంతు హరీశ్, గ్రామ పెద్దలు అనంతు కాంతయ్య, కట్టేకొల నర్సయ్య, బంధం లక్షయ్య, తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



ఖానాపూర్ : ఖానాపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తూ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఖానాపూర్‌లో ప్రస్తుతం అండర్ డ్రైనేజీ నిర్మిస్తుండడంతో మురుగు సమస్య నుంచి ప్రజలకు మోక్షం లభించినట్లయ్యింది. వానకాలంలో కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీలు నిండి వరద రోడ్లపైకి వచ్చేది. ప్రజలు నడవడానికీ కష్టంగా ఉండేది. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే రేఖానాయక్ రూ. 16 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సాయిబాబా ఆలయం నుంచి తెలంగాణ చౌరస్తా మీదుగా ఇంద్రానగర్ వరకు రోడ్డు వెడల్పుతో పాటు అండర్ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి. పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా మున్సిపల్ చైర్మన్ రాజేందర్ అధికారులతో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అభివృద్ధి పనులతో ఖానాపూర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అభివృద్ధి పనులకు పట్టణ ప్రజలు, వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. సెంట్రల్ లైటింగ్‌తో ఖానాపూర్ పట్టణం జిగేల్‌మంటున్నది. పనులు పూర్తయితే రానున్న రోజుల్లో రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా సాఫీగా వెళ్లిపోయి శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ఖానాపూర్ మున్సిపాలిటీలో వసతులు మెరుగుపడుతున్నాయి. మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులతో పాటు అండర్ డ్రైనేజీ నిర్మాణంతో పట్టణానికి కొత్త శోభ వచ్చింది. ఖానాపూర్ మున్సిపాలిటీగా ఏర్పడ్డాక అభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో సుందరగా కనిపిస్తున్నది. పట్టణ ప్రజలకు అవసరమయ్యే మౌళిక వసతులను సకాలంలో పూర్తి చేయడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్డు వెడల్పు, డ్రైనేజీ పనులు కొనసాగుతుండడంతో రోడ్లపై వరద నిల్వకుండా ఉండి ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఆశిస్తున్నాం. ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. డ్రైనేజీ నిర్మాణ పనులను నిత్యం పరిశీలిస్తు న్నాం. ఎమ్మెల్యే సహకారంతో ఖానాపూర్ మున్సిపాలిటీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నాం. కొత్తగా మున్సిపాలిటీ ఏర్పడడంతో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. పట్టణ ప్రగతి కార్యక్రమంతో మున్సిపాలిటీలోని వార్డులు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రధాన రహదారికి ఇరువైపులా అండర్ డ్రైనేజీ నిర్మిస్తున్నాం. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి పాలకవర్గం కృషి చేస్తున్నది.

# ఆర్థిక సహాయం అందజేత



రాజాపేట, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): మండలంలోని పారుపల్లి గ్రామంలో వడపర్తి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కీర్తిశేషులు చీర బీరప్ప జ్ఞాపకార్థం వారి కుమారులు నవతెలంగాణ విలేఖరి చీర మహిపాల్ వారికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీర శ్రీనివాస్, బీసీ సంక్షేమం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మోటేచంద్రయ్య, జూకంటి వీరయ్య, జూకంటి రాములు, జానకిరాములు, గౌర బక్కయ్య, మోత్కుపల్లి నవీన్, అజ్గర్, బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూసారం.. నిర్ధారణలో నిస్సారం




నరసరావుపేట : వరుసగా పంటలు సాగు చేసే క్రమంలో రసాయన ఎరువులు వాడకం వల్ల నేలలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. భూమిలో మూలకాలు ఎంత మేరకు ప్రభావితం అవుతున్నాయి. ఏ పోషకాలు క్షీణించి ఏమి లోపించాయనే అంశాలు భూసార పరీక్షల ద్వారా తెలుస్తాయి. దీని ఆధారంగానే ఏ పంటలు వేసుకోవాలో కూడా నిర్ణయించుకోవచ్చు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ పరిమాణాల్లో మార్పులను గ్రహించవచ్చు. ఇంతటి కీలకమైన పరీక్షలు మూడేళ్లుగా చేయకపోవడంతో భూమిలో పోషకాలకు సంబంధించి రైతులకు సమాచారం తెలియడం లేదు. సూక్ష్మపోషకాల లోపంతో పంట దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు వేయడానికి ముందుగా భూసారం పరిస్థితిని తెలుసుకోవడం అత్యంత అవసరం. భూమి ఆరోగ్యాన్ని సూచించే పరీక్షలు క్రమంగా చేయించుకోవాలి. వేసవి కాలంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టి.. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే సమయానికి రైతులకు ఫలితాలు అందించాలి. గత మూడేళ్లుగా భూసార పరీక్షలపై వ్యవసాయ శాఖ శీతకన్ను వేసింది. ప్రస్తుతం రబీ పంటలు కూడా చేతికందే సమయం ఆసన్నమైంది. రెండు నెలలపాటు వేసవిలో పొలాలు ఖాళీగా ఉంటాయి. దీంతో భూసార పరీక్షలు చేయించడానికి అనువైన సమయమిది. భూసార ప్రయోగశాలల్లో యంత్రాలు, పనిముట్లు ఉ పయోగంలో ఉంచటం.. మట్టి నమూనాలు సేకరణ, తరలింపు, పరీక్షిం చడం.. ఫలితాలను రైతులకు చేర్చటానికి అవసరమైన ముందస్తు కార్యా చరణ సిద్ధం కాలేదు. నేలలోని మూలకాల తీరుతెన్నులను, భూమి ఆరోగ్యాన్ని నిర్ధారించుకుని.. అవసరమైన పోషకాలను అందజేయడానికి భూసార పరీక్షలు అవసరం. ప్రతి మూడేళ్లకొకసారి ఈ పరీక్షలు తప్పనిస రిగా చేయించాలి. వరుసగా పంటలు సాగు చేస్తున్నందున మూలకాల స్థితిలో మార్పులు చోటుచేసుకుంటాయి. 2020 నుంచి భూసార పరీక్షలు మరుగున పడ్డాయి. పలు కారణాలతో ప్రభుత్వం దీనిని ప్రాధాన్యం తగ్గిస్తోంది. చాలాచోట్ల పరీక్షలకు ఉపయోగించే యంత్ర పరికరాలు మరమ్మతుకు గురయ్యాయి. వీటిని బాగు చేయించుకుంటేనే పరీక్షలు జరపడానికి వీలవుతుంది. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 80వేల వరకు నమూనాలు సేకరించి విశ్లేషించి రైతులకు ఫలితాలు అందించేవారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వాణిజ్య పంటల సాగుతో రసాయ నిక ఎరువులు వాడకం ఇటీవల గణనీయంగా పెరిగింది. దీనివల్ల భూమి భౌతిక స్థితిలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

## ఆంగ్లంపై పట్టు సాధించేలా..

# వినూత్న పద్ధతిలో విద్యా బోధన

దస్తురాబాద్ : మండలంలోని బుట్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న పద్ధతిలో విద్యాబోధన చేస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా విద్యార్థులను తీర్చిది ద్దుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులంద రూ ఆంగ్లంలో మాట్లాడేలా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ప్రధాన ఉపాధ్యాయుడు బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పాఠశాలలో మొత్తం 140 మంది విద్యార్థులు చదవుకుంటున్నారు. 3 నుంచి 7 తరగతి వరకు దాదాపు 110 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి గత ఏడాది అక్టోబర్‌లో విద్యార్థులకు ప్రత్యేక విద్యా బోధనను ప్రారంభించారు. దాదాపు 45 రోజుల నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నారు. మరో 35 రోజులు ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని హెచ్‌ఎం తెలిపారు. ఈ గ్రామం నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్తున్న దాదాపు 12 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాల లో ప్రతి రోజు స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. రోజూ సాయంత్రం ప్రాక్టీస్ చేయిస్తూ విద్యార్థులు ఇంగ్లిష్‌లో మాట్లాడేలా తర్ఫీదు ఇస్తున్నారు. పాఠశాలలో స్కూల్ బులెటిన్ బోర్డు ఏర్పాటు చేశారు. వాటిలో జనరల్ నాలెడ్జ్, సూక్తులు, త్రిభాష పదాలు,పద విస్తరణ, తెలుగు కోసం వేమన, సుమతి, శతకాల్లోని నీతి పద్యాలను బోర్డుపై రాస్తూ పిల్లలతో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఇంగ్లిష్ చక్క గా మాట్లాడుతున్నారు. విద్యార్థులకు సాయంకాలం సమయంలో మానసిక స్థిరత్వం, ఏకాగ్రత పెంపొందించేందుకు ధ్యానం,యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. చెన్నూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యెన్నమనేని ప్రవీణ్ రావు–సంగీత దంపతుల సహకారంతో విద్యార్థులకు నిత్యం పండ్లు పంపిణీ చేస్తున్నారు. పాఠశాలలో




మాకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. స్పెషల్ క్లాస్‌లో చెప్పివని నిత్యం మళ్లీ ప్రాక్టీస్ చేస్తున్నాం. మా తోటి మిత్రులతోని ఇంగ్లిష్‌లోనే మాట్లాడుకుంటున్నం. ఇంగ్లిష్‌తో పాటు జనరల్ నాలెడ్జ్,త్రి భాష పదాలు, పద విస్తరణ, తెలుగు పద్యాలను మాతో కంఠస్తం చేయిస్తున్నారు. ఉపాధ్యాయుల ప్రత్యేక ప్రణాళితో మేం సులభంగా ఇంగ్లిష్ నేర్చుకుంటున్నాం. పాఠశాల అభివృద్ధికి సర్పంచ్,ఎస్ఎంసీ సభ్యులు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం అందిస్తున్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులు ఇంగ్లిష్‌లో పట్టు సాధించేలా ఆలోచనలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తు న్నాం. స్పోకెన్ ఇంగ్లిష్‌తో పాటు జనరల్ నాలెడ్జ్, భాష పదాలు,పద విస్తరణ,తెలుగు కోసం వేమన,సుమతి, శతకాలలోని నీతి పద్యాలను విద్యార్థులకు నేర్పిస్తున్నాం.

# గందరగోళంలో పత్తి రైతు



మంచిర్యాల : మొన్నటిదాకా ఊరించిన పత్తి ధరలు తీరా విక్రయ సమయంలో తగ్గుముఖం పడుతుండడం పత్తి రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. గతేడాది భారీ ధర పలికిన పత్తి ఈ సంవత్సరం తగ్గడంతో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ప్రైవేటులో స్వల్పంగా ఎక్కువ లభిస్తుండడంతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటను అమ్ము కునేందుకు రైతులు ఇష్టపడడం లేదు. గత సంవత్సరం సీజన్ ముగిసే సమయానికి క్వింటాల్ పత్తి ధర రూ.10 వేలు పలికింది. ఈ ఏడాది ప్రారంభంలో అమాంతంగా పెరిగిన ధర ఒక్కసారిగా పడిపోయింది. వ్యాపారులు సిండికేట్‌గా మారడంతో ఈ పరిస్థితి నెలకొంది. సీజన్ ఆరంభంలో క్వింటాలుకు రూ.9 వేల వరకు పలుకగా ప్రస్తుతం రూ. 7500కు పడిపోవడం గమనార్హం. పత్తి సేకరించే సమయంలో పెరుగు తుందనుకున్న ధరలు తగ్గడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో ఈ ఏడాది 1.54 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. ఎకరాకు 10 నుంచి 12 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అం చనా వేశారు. అయితే ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా పంట నీట మునగడంతో దిగుబడి తగ్గిపోయింది. ఎకరానికి 6 నుంచి 8 క్వింటాళ్ల లోపే దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట దిగుబడి తగ్గడంతో ఈ సంవత్సరం అధికంగా రేటు లభిస్తుందనుకున్న రైతులకు ఆశనిపాతమే ఎదురైంది. మార్కెట్‌కు కేవలం 9 లక్షల క్వింటాళ్ల వరకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ.6380 ప్రకటించింది. ప్రైవేటు మార్కెట్‌లో క్వింటాలుపై రూ.7500 నుంచి రూ. 8 వేల వరకు మాత్రమే పలుకుతోంది. ఇతర జిల్లాల్లో అమ్ముకుంటే రూ.500 వరకు ఎక్కువగా లభిస్తుండడంతో రైతులు ఇతర ప్రాంతాల్లో పంటను అమ్ముకునేందుకు ఇష్టపడుతున్నారు. పత్తి సేకరించే సమయం వరకు బాగానే ధర పలికిన పత్తి ఒక్కసారిగా పడిపోవడంతో అమ్ముకోవాలా వద్దో అనే మీమాంసలో రైతులు ఉండిపోయారు. దీంతో సేకరించిన పత్తిని ఇండ్లలో నిలువ చేసుకున్నారు. ఆశించిన ధర ఎప్పుడు వస్తుందో అప్పటి వరకు విక్రయిం చకుండా ఉంచుకోవాలని రైతులు భావిస్తున్నారు. అయినా వ్యాపారుల నుంచి స్పందన లేకపోవడంతో ఎన్నాళ్లు ఇంటి వద్ద నిలువ చేసుకోవాలో అర్థం కాక ఆందోళన పడుతున్నారు. మరోవైపు పెరుగుతాయనుకున్న ధరలు రోజురోజుకు తగ్గుతుండడంతో నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. గతేడాది పత్తిని అమ్మిన తర్వాత ఒక్కసారిగా ధర పెరగడంతో ఈయేడు కూడా కలిసి వస్తుందేమోనన్న ఆశతో ఉన్నారు. ఈ కారణంగా మార్కెట్‌కు తరలించకుండా ఇంటి వద్ద నిలువ చేస్తు న్నారు. ప్రభుత్వ పరంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఎలాగైనా తమ వద్దకే సిండికేట్‌గా మారి రైతుల నడ్డి విరుస్తున్నారు. జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డుల పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో ఇప్పటి వరకు కేవలం 90 వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 2.5 లక్షల పైచిలుకు క్వింటాళ్ల కొనుగోళ్లు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పత్తి ఇంకా రైతుల వద్దనే నిలువ ఉంది.

# ఏ వంతెన చూసినా .. ఏమున్నది గర్వకారణం?

కొణిజర్ల, : అవి ఏళ్ల నాటి వంతెనలు, కల్వర్టులు. ఇప్పుడు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఘనత వహించిన ప్రభుత్వం, అధికారులు పట్టిం చుకోకపోవడంతో ప్రమాదాలకు నిలయాలయ్యాయి. వాటికి సంబంధించిన ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూడా శిథిలావస్థకు చేరిన కల్వర్టులు, వం తెనల మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. కొత్తకాచారం నుంచి పాతకాచారం వెళ్లే దారి మధ్య వాగుపై నిర్మించిన లోలెవల్ వంతెన ధ్వంసమైంది. ఆ వంతెన కూలితే అంతే సంగతులు. రైతులు, ప్రజలు వాహనదారులు ఆ వంతెనపైనే రాకపోకలను సాగిస్తు న్నారు. సంబంధిత అదికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా పట్టించున్న వారే కరువయ్యారు. కొణిజర్ల నుంచి బస్వాపురం మీదుగా చింతకాని మండలం ప్రొద్దుటూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి మధ్య రెడ్డిగూడెం సమీపంలో కాల్వపై నిర్మించిన కల్వర్టు రక్షణగోడ పూర్తిగా ధ్వంసం అయింది. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదా రులు భయపడు తున్నారు. పెద్దగోపతి దగ్గర కూడా ఆర్‌అండ్‌బీ రహదారి మధ్య రాపల్లే మేజర్ కాల్వపై



నిర్మించిన రక్షణగోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొండవనమాల సమీపంలో బీటీరోడ్డు మధ కల్వర్టుకు రంధ్రం పడి ఎప్పుడూ ప్రమాదం జరుగుతుందో కూడ తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఓ లారీ ఆ రంధ్రం వద్ద కిందపడబోయి అదృష్టవశాత్తూ ప్రమాదం తప్పడంతో డ్రైవర్ ఊపిరిపీల్చుకున్నాడు. గుబ్బగుర్తి దాటిన తర్వాత వాగులపై నిర్మించిన కల్వర్టు రక్షణగోడలు ధ్వంసమయ్యాయి.

# నిధులను మళ్లిస్తున్న రాష్ట్ర సర్కార్

## -ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి



జగిత్యాల : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్ర భుత్వం ద్వారా పీఎం ఆవాస్ యోజన కింద అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ముంపు బాధితులకు మళ్లిస్తోందని, దీంతో ప్రకృతి వైరీత్యాల కింద ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్ల నిర్మాణాలకు సాయం అందడం లేదని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ గ్రా మంలోని నిరుపేద కుటుం బానికి చెందిన రౌరూపుల లక్ష్మణ్ కు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బా ధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందిం చారు. ఆర్‌డీవో మాధురితో మాట్లాడి తక్షణ సాయం కింద ఇంటి నిర్మాణం కో సం ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రధాన మంత్రి ఆవాస యోజన పేరుతో ప్రకృతివైపరీత్యాల కింద ఇండ్లు కోల్పోయిన వారికి 100 శాతం సబ్సిడీతో ఇండ్లను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన కింద నిధులను మంజూరు చేస్తోం దన్నారు. వీటిని ముంపు ప్రాంతాల భాధితులకు మళ్లించడంతో నిజమైన ల బ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం జరగడం లేదన్నారు. పెగడపల్లి మండలంలోని నం చర్లలో గాలి దుమారం లేచి 20 మంది ఇండ్లు, జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇద్దరు ఎస్సీ వర్గానికి చెందిన వారు ఇండ్లు కోల్పోయారని, వారికి ఇప్పటికి నూతన ఇండ్ల మం జూరుకు నిధులు మంజూ రు కాలేదని తెలిపారు. కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడి తక్షణ ఇంటి నిర్మా ణం కోసం నిధులను మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రా నుంచి అడ్డదారిలో ఇసుక రవాణా

బోనకల్, : ఇసుక నుంచి తైలంబు తీయవచ్చునన్న సుమతీ శతకారుడు చెప్పిన నానుడిని కొందరు వంట పట్టించుకున్నారు. నిబంధనల ప్రకారం పని చేస్తే వచ్చే ఆదాయం అంతంత మాత్రమేనని భావించారు. అడ్డదారిలో వెళితే రూ. కోట్లకు పడగలెత్తవచ్చునన్న ఆలోచనతో ఇసుక రవాణాపై కన్నేశారు. వారి ఆలోచనలకు ఆచరణ, కాలం కలిసి రావడంతో చేస్తున్న వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. బోనకల్ మండలానికి ఆరు కిలోమీటర్ల సరిహద్దులో ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి ఉంది. అక్కడ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో లింగాల మున్నేరు ప్రాంతంలో ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్ ఉంది. నిబందనల మేరకు ఏపీ వాసులకు మాత్రమే ఇసుకను వినియోగించాలి. కానీ అక్కడ లోడింగ్ చేయించుకున్న కొన్ని ఇసుక లారీలు ఆంధ్రా నుంచి బోనకల్ మీదుగా తెలంగాణలోకి వస్తున్నాయి. రాత్రి వేళల్లో 15 నుంచి 20 లారీలు ఇసుక లోడింగ్‌తో ఖమ్మం, వైరా వైపుకు వెళ్తున్నట్లు సమాచారం. లింగాల ఇసుక నాణ్యతకు మారుపేరుగా నిలుస్తుందన్న బ్రాండ్ ఇమేజ్‌ను అక్రమార్కులు మార్కెట్‌లో ప్రచారం చేసి అధిక ధరకు విక్రయాలు చేస్తున్నటు సమాచారం. ఒక్కొక్క ఇసుక లోడ్ లారీకి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తోందని, ఇలా రోజువారీ 20 లారీల చొప్పున రవాణా సాగుతుండటంతో వారి ఆర్జన ఆదిరిపోతోంది. తెలంగాణలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టడంతో పాటు గృహ వినియోగదారులపై అధిక భారాన్ని మోపుతు



న్నారు. ఆంధ్రాలో లోడింగ్ పూర్తైన తరువాత లారీలు తెలంగాణ సరిహద్దులోకి ప్రవేశించేందుకు ముందుగానే అక్రమార్కులు రెక్కీ నిర్వహిస్తారు. ముందురోజు కార్లల్లో వారు ముందు వెళ్తారు. ఇసుక తరలిస్తున్న లారీ డ్రైవర్లకు ఎప్పటికపుడు సంకేతాలు అందజేస్తారు. ఎటువంటి ఇబ్బంది లేదని నిర్దేశించిన మార్గంలో వెళ్లాలని సూచిస్తారు. వారి ఆదేశాల మేరకు లారీ డ్రైవర్లు అతి వేగంతో గమ్యస్థానాలకు ఇసుకను చేరవేరుస్తారు. లారీల ద్వారా సామర్థ్యానికి మించి ఇసుకను అదిక లోడ్ చేసుకొని బోనకల్ వైపునకు లారీలు వస్తుండటంతో రోడ్లు దెబ్బతిన్నాయి. పెద్ద పెద్ద గుంతలు పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయి తే సరిహద్దు మార్గంలో పకడ్బందీగా నిరంతరం తనిఖీలు చేస్తే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.

# గురుకుల పాఠశాలలు ఆదర్శంగా నిలవాలి



గద్వాల : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు అదర్శంగా నిలవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వారం రోజుల పాటు స్వచ్ఛ గురుకుల వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన పాఠశాల, కళాశాలలకు కలెక్టర్ వల్లూరు క్రాంతి బహుమతులు అందించారు. ఇందులో మొదటి బహుమతిని సాధించిన గట్టు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కు రూ.20 వేలు, అలంపూర్ పాఠశాలకు రూ.15 వేలు, మానవపాడు పాఠశాలకు రూ.10 వేల చెక్కును ప్రోత్సాహకంగా అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లోరెన్స్‌రాణి, జిల్లా సమన్వయ అధికారి రఘు, వాణి, సురేఖ, ఖాజా, ఆయా సంక్షేమ కళాశాల ప్రధానాచార్యులు ఉన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశం మేరకు ప్రతీ మూడు నెలలకోసారి తనిఖీ చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగా శుక్రవారం తహసీల్దార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి గోదాంలోని స్ట్రాంగ్ రూమ్ తాళాన్ని రెవెన్యూ సిబ్బందితో తీయించి పరిశీలించారు. భద్రతలో అశ్రద్ధ తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ వరలక్ష్మి, ఆర్‌ఐ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. మంచిగా చదువుకొని, ఉన్నత స్ధానానికి ఎదగాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 27న రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన గణితం టాలెంట్ టెస్ట్‌లో జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లిలోని తెలంగాణ గురుకుల విద్యాలయానికి చెందిన గౌతమ్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి గౌతమ్‌ను, ఉపాధ్యాయుడు రమేశ్‌గౌడ్‌ను కలెక్టర్ అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానం సాధించిన ఉలేందర్, ప్రధానోపాధ్యాయుడు అగస్టిన్‌కు కూడా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గణిత ఫోరం గద్వాల శాఖ అధ్యక్షుడు జహూరుద్దీన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, విష్ణు పాల్గొన్నారు.

# మూలన పడ్డ కంప్యూటర్లు - సాంకేతిక విద్యకు దూరమైన విద్యార్థులు

అయిజ, : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక విద్య దూరమైంది. గతంలో పాఠశాలలకు ఇచ్చిన కంప్యూటర్లు, ఇతర పరికరాలు వృథాగా మారాయి. వాటి మరమ్మతులకు నిధులు లేక పోవటంతో నిరుపయోగంగా పడేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2005, 2006 సంవత్సరాల్లో కంప్యూటర్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టింది. ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంతో పాటు, కంప్యూటర్ విద్య ప్రారంభానికి చర్యలు తీసుకుంది. అందులో భాగంగా అధికారులు జిల్లాలోని 124 ఉన్నత పాఠశాల ల్లో 48 బడులను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. కంప్యూటర్ విద్యాబోధనకు ప్రైవేట్ ఏజెన్సీలతో ప్రభుత్వం రెండు విడతలుగా ఒప్పందం కుదుర్చుకున్నది. ఏజెన్సీ నిర్వాహకులు పాఠశాలలకు కంప్యూటర్లు అందించడంతో పాటు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కలగకుండా జనరేటర్లు కూడా ఏర్పాటు చేసి, నెట్ కనెక్షన్ కల్పించారు. కంప్యూటర్ విద్యను బోధించేందుకు శిక్షకుల ను నియమించారు. వారికి ప్రతీ నెల మూడు వేల రూపాయలు గౌరవ వేతనం అందించారు. టాల్ సంస్థ ఆధ్వర్యంలో 23, ఐసీసీ ద్వారా 32 పాఠశాలల్లో కొన్నేళ్ల పాటు విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించారు. మొత్తం 18,087 మంది కంప్యూటర్ విద్యను నేర్చుకున్నారు. 2013 - 2014 విద్యా సంవత్సరంతో ఒప్పందం



ముగియడంతో శిక్షకులు వెళ్ళిపోయారు. చాలాకాలంగా వినియోగించకపోవడంతో కంప్యూటర్లు చెడిపోయాయి. వాటిని మరమ్మతు చేయించాలని ఉన్నతాధికారులు గతంలోనే ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. కానీ అందుకు నిధు లు కేటాయించకపోవడంతో వారు వెనుకడుగు వేశారు. పైగా అప్పటికే కంప్యూటర్లు పూర్తిగా చెడిపోయాయి. వాటి మరమ్మతుకు అధిక మొత్తం లో డబ్బు ఖర్చు అవుతుందని, అయినా పెద్దగా ఫలితం ఉండదని భావించి వదిలేశారు. దీంతో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమయ్యారు. కంప్యూటర్లు కూడా పనికి రాకుండా పోయాయి. కొన్ని చోట్ల అపహరణకు గురైనట్లు తెలుస్తోంది.

# చిత్తశుద్ధి లేక చెత్త వృద్ధి

సత్తుపల్లి : పట్టణాన్ని సుందరీకరిస్తున్నామని పాలకులు ఒక వైపు చెబుతున్నారు. మరోవైపు అధికారులు తమ పర్యవేక్షణ లోపంతో ఆ స్వచ్ఛ లక్ష్యాన్ని పక్క దారి పట్టిస్తున్నారు. పట్టణంలోని తామర చెరువు సమీపంలోని మూసివేసిన పాత ఎన్టీఆర్ కాలువలో చెత్తాచెదారంతో నిండిపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. తామర చెరువులో కూడా పిచ్చిమొక్కలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు కన్పిస్తున్నాయి. సత్తుపల్లికి కొమ్మేపల్లిలో కేటాయించిన డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో పాటు పట్టణంలో పలువురు వ్యాపారస్థులు వ్యర్థాలను అక్కడ వేయడంతో గుట్టగుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇదేమని ప్రశ్నిస్తే పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నారేగానీ ఆచరణలో శూన్యమని ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వస్తున్నారు. ఆహ్లాదం కోసం తామర చెరువు వైపునకు వచ్చే ప్రకృతి ప్రేమికులు అటు వైపు వెళ్లడమే మానేశారు. పట్టణంలో అన్ని వ్యర్థాలను ఇక్కడే పడవేస్తున్నారు. పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో వ్యర్థాలను ప్రత్యేకంగా అధికా రులు తరలిస్తున్నప్పటికీ వారికి రుసుం చెల్లించాల్సి వస్తుందనే కారణంగా వ్యాపారస్థులు వ్యర్థాలను రాత్రి సమయాల్లో తీసుకొచ్చి పడేస్తున్నారు. మునిసిపాలిటీ ట్రాక్టర్లు కొన్ని చెత్తను ఇక్కడే వేస్తున్నట్లు సమాచారం. ఇంకా చెత్తను రాత్రీప గలూ తేడాలేకుండా తగులబెట్టడంతో సమీప ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు.గుట్టగుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇదేమని ప్రశ్నిస్తే పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నారేగానీ



ఆచరణలో శూన్యమని ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వస్తున్నారు. ఆహ్లాదం కోసం తామర చెరువు వైపునకు వచ్చే ప్రకృతి ప్రేమికులు అటు వైపు వెళ్లడమే మానేశారు. పట్టణంలో అన్ని వ్యర్థాలను ఇక్కడే పడవేస్తున్నారు ఇక చెత్తపై పందులు, కుక్కలు స్వైరవిహారం, దోమలవ్యాప్తి చెప్పనలవికాకుండా ఉంది.

తామరచెరువు,పాత ఎన్టీఆర్ కాలువలను డంపింగ్‌యార్డుకు కేటాయించలేదు. ఇక్కడ చెత్త వేయడం సరైంది కాదు. పట్టణాభివృద్ధిలో భాగంగా త్వరలోనే డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తి కానుంది. ప్రజలు, వ్యాపారవాణిజ్యసముదాయల నిర్వాహకులు చెత్తను తమ ట్రాక్టర్లలోనే వేసి సహకరించాలి. నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటాం.

# ఉపాధిలో అధికారుల కొరత

ఇబ్రహీంపట్నం: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు నిత్యం పని కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో కూలీలు చేసిన పనులను క్షేత్ర స్థాయిలో కొలతల పుస్తకం(ఎంబీ)లో నమోదు చేసే సాంకేతిక సహాయకులు.. సిబ్బందికి సాంకేతికంగా సలహాలు ఇచ్చి, చేసిన పని కొలతలను తనిఖీ చేసే ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌లతో పాటు మండలంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసే అదనపు కార్యక్రమ అధికారుల పోస్టులే కీలకం. జిల్లాలోని పలు మండలాల్లో ఏపీఓ, ఈసీ, టీఏ పోస్టులు చాలా మేరకు ఖాళీగా ఉన్నాయి. ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలు చేయడంలో మండల స్థాయిలో అదనపు కార్యక్రమ అధికారి(ఏపీఓ), ఇంజినీరింగ్ కన్సల్టెంట్(ఈసీ), సాంకేతిక సహాయకుడు(టీఏ) కీలకం. మండలంలోని గ్రామాల్లో కూలీలకు బకాయిల చెల్లింపులు, సిబ్బంది, కూలీలను సమన్వయం చేయడం వంటి తదితర పరిపాలన వ్యవహారాలను నిర్వహించడం ఏపీఓలదే బాధ్యత. సాంకేతికంగా సలహాలివ్వడం, టీఏలు నమోదు చేసిన కొలతల పుస్తకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తనిఖీ చేయడం ఈసీల బాధ్యత. కూలీలు వారు చేయాల్సిన పని కొలతల ప్రకారం చేయించడం, పని పూర్తయిన తర్వాత పరిశీలించి కొలతల పుస్తకంలో నమోదు చేయడం టీఏల బాధ్యత. జిల్లాలో చాలా వరకు ఏపీఓ, ఈసీ, టీఏ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇతరులకు అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారు. జిల్లాలో 18 ఏపీఓ పోస్టులకు గాను 13 మంది ఉ



ండగా 5 ఖాళీలు, ఈసీ పోస్టులు 18కి గాను కేవలం ఆరుగురు ఉండగా 12 ఖాళీగా, టీఏ పోస్టులు 54కి గాను 48 మంది ఉండగా 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పలు మండలాల్లో ఏపీఓ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆ పనులను ఈసీలకు, ఈసీ పోస్టులు ఖాళీగా ఉన్న చోట ఆ పనులను టీఏలకు, ఒక్కో మండలంలో ముగ్గురు టీఏలు ఉండాల్సి ఉండగా, అందులో ఖాళీగా ఉన్న టీఏ పోస్టులను మరో టీఏకు అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో వారు వారి బాధ్యతలను చూస్తుండడంతో పాటు అదనపు బాధ్యతలను కూడా చేయాల్సి వస్తుందని, దీంతో తమపై పని భారం అధికమవుతుందని వాపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## అందుబాటులో 204 పడకలు

# కొవిడ్ వైద్య సేవలకు సన్నద్ధం



మెట్‌పల్లి: కరోనా మహమ్మారి మళ్లీ భయాందోళనలకు గురిచేస్తోంది. కొత్త వేరియంట్ రూపంలో వైరస్ ముప్పు పొంచి ఉంది. మూడు దశల్లో అన్ని వర్గాలను ముప్పుతిప్పలు పెట్టింది. చైనాలో విజృంభిస్తున్న ఒమిక్రాన్ బీఎఫ్-7 సబ్ వేరియంట్ కేసులు దేశంలోని గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో నమోదు కావడంతో కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేయడంతో వైద్యారోగ్యశాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లాలో వైద్యాధికారులు కొవిడ్ వైద్య సేవలపై దృష్టి సారించారు. ఆసుపత్రుల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆయా ఆసుపత్రుల్లోని అన్ని విభాగాలను అప్రమత్తం చేసి అవసరమైన సదుపాయాలపై ఆరా తీశారు. వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపించారు. జిల్లా ఆసుపత్రితో పాటు వైద్య విధాన పరిషత్ పరిధిలోని నాలుగు సీహెచ్‌సీల్లో 204 పడకలను కొవిడ్ రోగుల కోసం సిద్ధంగా ఉంచారు. అందులో ఐసోలేషన్ పడకలు 118, ఐసీయూ పడకలు 20, సపోర్టెడ్ ఐసోలేషన్ పడకలు 86, వెంటిలేటర్లు 28 ఉన్నాయి. ప్రస్తుతం ఆయా పడకల్లో శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న రోగులు చికిత్స పొందుతున్నారు. కొవిడ్ సేవలు అందించడానికి 112 మంది వైద్యులు, దాదాపు 100 మందికి పైగా నర్సులు, పారామెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. 8 వేలకు పైగా పీఈపీ కిట్స్, 3వేల ఎన్95-మాస్కులు, 10వేల సర్జికల్ మాస్కులు, మందులు అందుబాటులో ఉన్నాయి. కొవిడ్ లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన వారు శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుంటారు. వారికి అవసరమైన ఆక్సిజన్ అందిస్తారు. పరిస్థితి తీవ్రంగా ఉంటే వెంటిలేటర్‌తో చికిత్స అందిస్తారు. కొవిడ్ బాధితులకు నిరంతరాయంగా ఆక్సిజన్ అందించడానికి ఆయా ఆసుపత్రుల్లో ఆక్సిజన్ యంత్రాలను సిద్ధంగా ఉంచారు. ఆర్టీపీసీఆర్ పరీక్షలకు రోగుల నుంచి నమూనాలు సేకరించి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలోని ల్యాబ్‌కు పంపిస్తారు. 24 గంటల వ్యవధిలో కొవిడ్ నిర్ధారణ ఫలితం రోగుల చరవాణికి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. నిరంతరం పరీక్షలు నిర్వహిస్తారు.

## వేతనం అందక.. పూట గడవక..


# రెండు నెలలుగా ఇబ్బందుల్లో కూలీలు

చొప్పదండి,: గ్రామీణ ప్రాంతాల్లో కూలీ పనులు దొరకకపోవడంతో చాలామంది ఉపాధిహామీ పనికి వెళ్తున్నారు. ఆపదలో ఆదుకుంటుందను కున్న ఉపాధి హామీ పథకం.. సకాలంలో డబ్బులు అందక కూలీలు రెండు నెలలుగా పస్తులుండాల్సి వస్తోంది. కరవులో ఆసరాగా ఉంటుందని ఉపాధి పని చేస్తే వేతనాలు రాకపోవడంతో కూలీలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులు మొత్తం ఉపాధి హామీ పనులకు వెళ్లగా, డబ్బుల కోసం ఎదురుచూపులే మిగిలాయి. క్షేత్రసహాయకుల ఇళ్లతోపాటు మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి వేతనాలు వచ్చేలా చూడాలని కూలీలు కోరుతున్నారు. రెండు రోజుల క్రితం అక్టోబరు నెల వేతనం వచ్చింది. ఇంకా రెండు నెలల(నవంబరు, డిసెంబరు)కు సంబంధించిన సుమారు రూ.12వేల వరకు రావాల్సి ఉంది. గతంలో త్వరగా వచ్చేవి. ప్రస్తుతం రావడంలేదు. చేయడానికి పని లేక చేసిన పనికి కూలీ డబ్బులు రాకపోవడంతో పూట గడవడం కష్టంగా మారుతుంది. గ్రామంలో వేరే పనులు లేకపోవడంతో ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉండడంతో పనికి వెళ్లాను. దినసరి కూలీగా చేస్తుండడంతో వచ్చిన



దాంతో జీవిస్తాం.రెండు నెలలుగా కూలీ డబ్బులు రాకపోవ డంతో ఇబ్బందిపడుతున్నా. అధికారులు స్పందించి ఎప్పటి డబ్బులు అప్పుడే వచ్చేలా చూడగలరు. గత రెండు నెలలుగా కూలీల వేతనాలు రావడం లేదు. ఉపాధి హామీ పథకానికి రావాల్సిన నిధులు రావడంలో జాప్యంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతోంది.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సమస్యను త్వరితగతిన పరిష్కారమ య్యేలా చర్యలు తీసుకుంటాం. కూలీల వేతనాలు వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

# పెండింగ్ పనులు గాడిలో పడితే కష్టాలు దూరం



కరీంనగర్ :ఉమ్మడి జిల్లా కేంద్రానికి కేంద్ర బిందువైన నగరాన్ని మరింత ఆకర్షించేలా తీర్చిదిద్దాలి.. జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో అన్ని రంగాల్లో ఔరా అనేలా మార్చాల్సిన అవసరముంది.. ఇప్పటివరకు కొనసాగుతున్న అభివృద్ధి పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తి చేస్తే నగరవాసులకు సౌకర్యంగా ఉంటుంది. దేశవ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్, పేజల్, జీవన ప్రమాణాల ర్యాంకింగ్‌లో ముందుండేలా చూడాలి. నూతన సంవత్సరంలో పాలకవర్గం ఆ దిశగా అడుగులు వేస్తే సాధ్యం కానిదంటూ ఉండదు. నగర పాలక సంస్థ పరిధి రోజురోజుకు విస్తరిస్తోంది. మూడేళ్ల కిందట శివారు గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడా వసతులు కల్పించాలి. పట్టణ ప్రగతి, సాధారణ నిధులతోపాటు ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకుంటున్నారు. మరో వైపు స్మార్ట్‌సిటీ కింద రూ.685.51 కోట్లతో ఆయా ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసే పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులన్నీ జూన్ వరకు పూర్తి చేసేలా కార్యాచరణ తీసుకున్నారు. వీటిని పూర్తి చేసేందుకు నగర మేయర్ వై.సునీల్‌రావు, కమిషనర్ సేవా ఇస్లావత్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుండటమే కాకుండా పనుల్లో వేగం పెంచారు. 60 డివిజన్లలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. పట్టణ ప్రగతి, సాధారణ నిధులు రూ.80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు మెరుగు పర్చేందుకు కేటాయించారు. విలీన కాలనీలకు కూడా ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. మానేరు వాగు ఒడ్డున రూ.3 కోట్లు, అలకాపురికి రూ.2 కోట్లు, రేకుర్తి, మార్కండేయనగర్‌కు రూ.3 కోట్లతో శ్మశానవాటికలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పార్కులు వివిధ దశల్లో ఉన్నాయి. నగరంలోని నాలుగు చోట్ల రూ.10 కోట్లతో సమీకృత మార్కెట్ల పనులు ప్రారంభించారు. రోజూ తాగునీరు సరఫరా చేసే ఏకైక నగరంగా కరీంనగర్ గుర్తింపు సాధించింది. సాంకేతికంగా ఇబ్బందులు రాకుండా అదనంగా మోటార్లు, సంపులు నిర్మించారు. 24 గంటల తాగునీరు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. ప్రయోగాత్మకంగా ఈ ఏడాదిలో మూడు రిజర్వాయర్ల పరిధిలో నల్లాలు ఆన్ చేస్తే శుద్ధిజలం వచ్చేలా పనులు పూర్తి చేయాలి. పెరుగుతున్న వాహనాలతో నగర రహదారులు రద్దీగా మారుతున్నాయి. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా 42 కూడళ్ల దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా సీసీ కెమెరాలు బిగించే పనులు తుది దశకు చేరాయి.

# పంచాయతీల్లో పైసలు లేక పరేషాన్

ఆదిలాబాద్: గ్రామ పంచాయతీల్లో ఖర్చులు బాగా పెరిగిపోయాయి. నిధులు ప్రతినెలా క్రమంగా విడుదల కాకపోవడంతో అయిదారు నెలలుగా చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను అధికారులు సర్పంచులను సంప్రదించకుండానే పెండింగ్ బిల్లులు చెల్లించడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి ఆర్థిక సంఘం నిధులను కేంద్రం సూచించిన పనులకే వినియోగించాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో ఆగమేఘాల మీద పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు పెండింగ్‌లో ఉన్న విద్యుత్తు బిల్లులు, ట్రాక్టరు కిస్తీలు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించి నిధులను పూర్తిగా ఖర్చు చేశారు. కొన్ని పంచాయతీల్లో సర్పంచులు అప్పులు చేసి మరీ పనులు చేయించారు. తీరా బిల్లు డ్రా చేసుకుందామంటే బకాయిల పేరుతో అధికారులు చెల్లింపులు చేయడంపై సర్పంచులు అసహనంతో ఉన్నారు. పంచాయతీల్లో రాష్ట్ర ఆర్థిక సంఘం(ఎస్ఎఫ్‌సీ), 15వ ఆర్థిక సంఘం నిధులు(ఎఫ్ఎఫ్‌సీ) వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. వీటిని డ్రా చేసుకునేందుకు వేర్వేరుగా చెక్కులు జారీ చేయాల్సి ఉంటుంది. ఎస్ఎఫ్‌సీ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నెలకు రూ.6.62 కోట్ల చొప్పున గత ఆగస్టు వరకు నిధులు విడుదల చేసింది. మూడు నెలలుగా రావడం లేదు. ఈ కాలంలో పంచాయతీల్లో జరిగిన పనులు, నిర్వహణ ఖర్చులకు సర్పంచులు, కార్యదర్శులు బిల్లులు చేసి ఉప ఖజానా(ఎస్టీఓ) కార్యాలయానికి పంపగా.. బడ్జెట్ లేక పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల కేంద్రం రెండు విడతలుగా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. వారం కిందట ఒకసారి రూ.7.35 కోట్లు, మరోసారి రూ.11.03 కోట్లు జిల్లాకు విడుదలయ్యాయి. ఇందులో 60శాతం టైడ్ గ్రాంట్స్ అంటే తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చు చేయాలి. మిగతాది



అన్‌టైడ్ గ్రాంట్లు అంటే మురుగు కాల్వలు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

నాలుగు నెలలుగా ఎస్ఎఫ్‌సీ నిధులు నిలిచిపోగా అదే సమయంలో కేంద్రం విడుదల చేయడంతో.. వీటిని పూర్తిగా వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిచ్చింది. దీంతో ఎస్ఎఫ్‌సీ కింద బిల్లులు ఎస్టీఓ వద్ద పెండింగ్‌లో ఉండగానే వాటి స్థానంలో కొత్తగా బిల్లులు తయారు చేసి పంపారు. ఇలా పెండింగ్ బిల్లులకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించారు.

15వ ఆర్థిక సంఘం నిధులను డ్రా చేసుకునేందుకు కొత్తగా చెక్కులను జారీ చేయడంతో పాత చెక్కులు ఎస్టీఓల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. పాత చెక్కులను రద్దు చేయకపోతే అవే బిల్లులకు రెండోసారి చెల్లింపులు జరిగే ప్రమాదముందని గ్రహించిన అధికారులు వాటిని రద్దు చేయాలని ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. పాత బిల్లులకు సంబంధించిన చెక్కుల వివరాలు సేకరించి ఎస్టీఓల వద్ద రద్దు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# గడువులోపు పనులు పూర్తయ్యేనా?



కాగజ్‌నగర్ :కాగజ్‌నగర్‌లో రెండుపడక గదుల ఇళ్ల పంపిణీకి ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. ఇటీవల దరఖాస్తు స్వీకరణ పూర్తయ్యింది. సొంతింటి కల నిజం చేసుకుందామనే ఆశతో ఎంతోమంది నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు మేరకు ఈ నెల 15వ తేదీలోపు పంపిణీ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా.. ఇంకా చేపట్టాల్సిన పనులపై అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదు. దీంతో ఒకవైపు దరఖాస్తుల స్వీకరణ పూర్తయినా.. గడువులోపు పంపిణీ గగనమేనని స్థానికులు భావిస్తున్నారు. కాగజ్‌నగర్ పురపాలక పరిధిలోని పేదలకు 480 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.25.44 కోట్లు మంజూరు చేసింది. కాగజ్‌నగర్ మండలం బోరిగాం సర్వేనెం.139లో పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించగా, 2018 ఆగస్టు 2న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. 20 బ్లాకుల్లో 480 జీం 2 ఇళ్లను నిర్మించేందుకు పనులు చేపట్టగా.. ఇప్పటి వరకు 288 ఇళ్లు పూర్తయ్యాయి. అంతర్గత రహదారులు, మురుగుకాలువలు, ఇతర పనులు పూర్తి కావాల్సి ఉంది. స్థల వివాదం కారణంగా 192 ఇళ్లు పిల్లర్ల దశకే పరిమితమయ్యాయి. గతనెలలో రెండుపడక గదుల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాహుల్‌రాజ్ జనవరి 15వ తేదీల్లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ పనుల్లో పురోగతి కనిపించడం లేదు. స్థల వివాదం ఇప్పుడప్పుడే తేలేలా లేదు. దరఖాస్తుల స్వీకరణ ముగిసినా గడువులోపు పనులు పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. కాగజ్‌నగర్ పురపాలిక పరిధిలో 4826 మంది దరఖాస్తులు వచ్చాయి. 30 వార్డులలో 21వ వార్డులో18అతి తక్కువ రాగా,25వ వార్డుల్లో 247 ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. పలు వార్డుల్లోని పాలకవర్గం సభ్యులు గృహాన్ని మంజూరు చేయిస్తామం టూ ముందస్తుగానే లబ్ధిదారులతో రూ.లక్షల చొప్పున వసూలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పలువురు పైరవీలు కూడా ప్రారంభించారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై భిన్నాభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు దరఖాస్తులు ఆశించిన వాటి కంటే ఎక్కువగా రావడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

# ఆసుపత్రి వ్యర్థం.. అపాయకరం


ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ :జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలను నిర్లక్ష్యంగా బయట పడేస్తున్నారు. వాస్తవానికి వీటిని ప్రత్యేకమైన డబ్బాల్లో వేరు చేయాలి. వాటిని సేకరించేందుకు ప్రత్యేకంగా సంస్థలు ఉంటాయి. ప్రతినెలా నిర్దేశిత రుసుం చెల్లించి సేకరిస్తుంటారు. ఈ నిబంధనలు జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. కుమురంభీం జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులు కలిసి 141 ఉండగా, ఇందులో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఒక్క ఏరియా ఆసుపత్రి, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 114 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. నిత్యం వివిధ అనారోగ్య సమస్యలతో వందలమంది ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వస్తుంటారు. కొందరు శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో వివిధ రకాల వ్యర్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిని ప్రత్యేకంగా వేరు చేయాలి. ఇందుకోసం ఆసుపత్రుల్లో వివిధ రంగుల్లో ఉన్న డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలి. వాటికనుగుణంగా వేటిని ఎక్కడికి తరలించాలో సులువుగా గుర్తించవచ్చు. కానీ చాలా ఆసుపత్రుల్లో ఇలా వేరు చేయడం లేదు. ప్రధానంగా శరీ అవయవాలు, మాయ(గర్భస్థ మావి), కణజాలాలు, నమూనాలు, శస్త్ర చికిత్స అనంతరం వెలువడే వ్యర్థాలు, దూది, బ్యాండేజీ, మాసిన దుస్తులు, డ్రెస్సింగ్, సాలిడ్ ప్లాస్టిర్, పరుపు ఇతర వస్తువులను కాల్చిబూడిద చేయాల్సి ఉంటుంది. వీటిని ప్రత్యేకంగా ఓ డబ్బాలో వేయాలి. వేర్వేరుగా సేకరించిన



వ్యర్థాలను బయోమెడికల్ ట్రీట్‌మెంటు ప్లాంటుకు పంపించాలి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ప్లాంటు లేదు. నిజామాబాద్ జిల్లాలోనే ఉంది. ఆ ప్లాంటుకు సంబంధించిన సంస్థల ప్రతినిధులు ఆయా ఆసుపత్రులకు ఒప్పందం చేసుకొని, నెలా కొంత రుసుం తీసుకొని ప్రత్యేక వాహనాల్లో వచ్చి వారు ఆయా ఆసుపత్రుల్లో వ్యర్థాలను తీసుకెళ్లి, ప్లాంటులో అప్పగించాలి. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లోని రెండు, మూడు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మాత్రమే ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నాయి. చాలా ఆసుపత్రుల్లోని వ్యర్థాలను సమీపంలోని పురపాలిక చెత్తకుండీ, పట్టణంలోని సరిహద్దులోని వంజీరి, కోసిని సమీపంలోని చెరువుల సమీపంలోనే పడేస్తున్నారు.

# సమృద్ధిగా నీరు.. వరి నాట్ల జోరు

దస్తురాబాద్, : మండలంలో యాసంగి పంటల సాగు జోరుగా సాగుతున్నది. గత ఏడాది పుష్కలంగా వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరిగాయి. చెరువులు, బోర్లు, వ్యవసాయ బావుల్లో నీరు సమృద్ధిగా ఉంది. దీనికి తోడుగా కడెం ప్రాజెక్ట్ నుంచి వారబందీ పద్ధతిలో సాగుకు నీటిని విడుదల చేశారు. దీంతో మండలంలో యాసంగి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో సాగునీటి వనరుల కింద వరి సాగు చేయగా, మరి కొన్ని గ్రామాల్లో కడెం ప్రాజెక్ట్ నీరే ఆధారంగా వరినాట్లు వేస్తున్నారు. వానకాలం పంట పూర్తిగా చేతికి వచ్చింది. దీంతో ఆసల్యం చేయకుండా యాసంగి సీజన్ పనులకు రైతులు సిద్ధమయ్యారు.కొన్ని గ్రామాల్లో ఇప్పటికే వరి నాట్లు పూర్తయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో కొనసాగుతున్నాయి. ఈ సారి దొడ్డు రకం వరి సాగుకే మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది కంటే ఈసారి యాసంగి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. కాగా, రైతుబంధు డబ్బులు అందడంతో సాగుకు రంది లేకుండా పోయింది. కొన్ని గ్రామాల్లో పసుపు, మక్క, నువ్వులు, పల్లి, ఆవాలు, శనగ తదితర పంటలను కొంత మంది రైతులు సాగు చేస్తున్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. రైతుల కోసం



ప్రతిష్ఠాత్మకంగా రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24 గంటల విద్యుత్ వంటి పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నది. ఎరువులు, మందులను సైతం అందుబాటులో ఉంచుతున్నది. గతేడాది వానకాలంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కువగా చెరువులు, బోర్లు, వ్యవసాయ బావుల కింద, కడెం ప్రాజెక్ట్ కింద రైతులు వరి సాగు చే స్తున్నారు. దీంతో గత ఏడాది కంటే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలున్నాయి. గతేడాది 6,500 ఎకరాల్లో వరి సాగైంది. ఈ ఏడాది దాదాపు 8 వేల ఎకరాల్లో రైతులు సాగు చేయనున్నారని అధికారులు పేర్కొంటున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers**, (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**